Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక


www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 229 మేడ్చల్ మల్కాజ్‌గిరి 8 సెప్టెంబర్ 2023 శుక్రవారం పేజీలు : 4

## మైసూరు ప్యాలెస్‌కు చేరిన దసరా గజరాజులు

బెంగళూరు : ప్రతిష్టాత్మక మైసూరు దసరా కోసం నాగరహెుళె అభయారణ్యం నుంచి బయల్దేరిన ఏనుగులు మైసూరు ప్యాలెస్‌కు చేరుకున్నాయి. అభిమన్యు నేతృత్వంలోని గజరాజు బృందానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హెచ్‌సీ మహదేవప్ప ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. సంప్రదాయబద్ధంగా విశేష పూజలు చేసి ప్యాలెస్ ఆవరణలోకి స్వాగతించారు. ప్యాలెస్ పాలక మండలి తరపున పూజలు చేశారు. అర్చకుడు ప్రహ్లాద్‌రావు సంప్రదాయ పూజా విధానాలు కొనసాగించారు. అనంతరం ప్యాలెస్ ఆవరణలోని చాముండేశ్వరి దేవికి పూజలు చేశారు. అంబారీ మోసే అభిమన్యు నేతృత్వంలోని 9 గజరాజులు పురవీధుల్లో వస్తుండగా ప్రజలు ఆసక్తిగా వీక్షించారు.

# రంగంలోకి సోనియా



# తెలంగాణపై సెంటిమెంట్ అస్త్రం..!!

## సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

హైదరాబాద్ : తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. పొరుగు రాష్ట్రంలో కర్ణాటకలో ఈ ఏడాది మే నెలలో విజయం సాధించి సొంతంగా ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణలోనూ ఇదే మ్యాజిక్కును రిపీట్ చేయాలని కృతనిశ్చయంతో ఉంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి భారీ ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలంతా సంయుక్తంగా విభేదాలను వీడి ముందుకు కదులుతున్నారు.

దీంతో విజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేపీ నేత, మాజీ మంత్రి చంద్రశేఖర్ వంటి వారు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలోనే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైఎస్సార్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్ వంటివారు కూడా కాంగ్రెస్ లో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ దూకుడును కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా కీలక నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు. తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అత్యున్నత విధాన నిర్ణాయక విభాగమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించడానికి నిర్ణయించిందని అంటున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 16న హైదరాబాద్ లో సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహించడంతోపాటు సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభను నిర్వహించే ప్లాన్ లో ఉందని తెలుస్తోంది.

ఈ సమావేశాల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలను రూపొందిస్తుందని చెబుతున్నారు. ఈ సమావేశాలకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకలతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీడబ్ల్యూసీలోని ఇతర సీనియర్ నేతలు కూడా హాజరవుతారని చెబుతున్నారు. అలాగే ఇప్పటికే కర్ణాటకలో ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తోంది. ఇప్పుడు కర్ణాటక మోడల్ నే ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

ఇందులో భాగంగా తెలంగాణలోనూ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే తాము చేపట్టబోయే పథకాల గురించి వివరిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ నేతలు రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, దళిత బంధు కింద రూ. 12 లక్షలు ఇస్తామని ప్రకటించారు. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేతలంతా హైదరాబాద్ కు రానున్న నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోని కూడా విడుదల చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఇక సెప్టెంబర్ రెండో వారం నుంచి ఉధృతంగా రాహుల్ గాంధీ, ప్రియాంకలు తెలంగాణలో సుడిగాలి పర్యటనలు చేస్తారని టాక్ నడుస్తోంది.

కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిస్తారని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహిస్తే బీఆర్ఎస్, బీజేపీలకు పెద్ద షాకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.

దీంతో సీట్లు లభించనివారు కేసీఆర్ పై కారాలు, మిరియాలు నూరుతున్నారు. అసంతృప్త నేతలు కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారు. మరోవైపు బీజేపీకి అభ్యర్థుల కొరత ఉంది. ఆ పార్టీలోకి చేరికలు ఆగిపోయాయి. దీంతో ఆ పార్టీ పరిస్థితి బలహీనంగా మారింది. కాంగ్రెస్ పార్టీ దూకుడుతో బీజేపీ, బీఆర్ఎస్ ఆత్మరక్షణలో పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## ఉమ్మడి ఖమ్మంలో భారాస నేతల మధ్య సమన్వయలేమి

శాసనసభ ఎన్నికలకు సుమారు మూడు నెలల ముందే అభ్యర్థుల్ని ప్రకటించిన గులాబీ దళపతి కేసీఆర్ ఎన్నికలకు కార్యోన్ముఖులు కావాలంటూ పార్టీ అభ్యర్థులు, ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఈసారి అత్యధిక స్థానాలు గెలిచేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారాసఅధినేత ఆదేశాలతో రంగంలోకి దిగిన నేతలంతా రాబోయే ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలిచి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామంటున్నా.. అందుకు తగ్గట్టుగా గులాబీ దళం కార్యాచరణ కానరావటం లేదు. పార్టీకి స్తంభాల్లాంటి ముఖ్యనాయకులంతా ఎవరికి వారే యమునాతీరే అన్నట్టు వ్యవహరిస్తుండటంతో గులాబీ శ్రేణులు కలవరపడుతున్నాయి.

# హరీష్..కేటీయార్ ల మధ్యలో ఏమవుతోంది...?

హైదరాబాద్ : బీయారెస్ లో ఇద్దరు దిగ్గజ నాయకుల మధ్య గ్యాప్ ఉందా అన్న చర్చకు తెర లేస్తోంది. ఆ ఇద్దరూ ఎవరో కాదు ఒకరు కేసీయార్ కుమారుడు మంత్రి కేటీయార్ అయితే మరొకరు కేసీయార్ మేనల్లుడు హరీష్ రావు. ఈ ఇద్దరు మధ్య ఏదో జరుగుతోంది అన్న అనుమానాలు బలపడుతున్నాయని అంటున్నారు. ముఖ్యంగా సీట్ల విషయంలోనే హరీష్ కేటీయార్ ల మధ్య ఏదో జరుగుతోంది అని బీయారెస్ వర్గాలు అంటున్నాయి. కొన్ని కీలకమైన సీట్లలో ఇద్దరు నేతల మధ్యన అభిప్రాయ భేదాలు వచ్చాయని అంటున్నారు. నర్సాపూర్ లో కేటీయార్ సునీతా లక్ష్మారెడ్డిని సపోర్ట్ చేస్తూ ఉంటే హరీష్ రావు కేసీయార్ మాత్రం ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ రెడ్డిని సపోర్ట్ చేస్తున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే మైనంపల్లి హనుమంతరావు కేటీయార్ కి బాగా సన్నిహితంగా ఉంటారు అని అంటారు. ఆయన ఏకంగా హరీష్ రావునే టార్గెట్ చేయడం ఇటీవల కాలంలో అంతా చూశారు. ఎవరూ అనలేని విధంగా ఆయన మాట్లాడారు అని అంటున్నారు. దీంతో ఈ వివాదం కూడా రాజకీయ రచ్చ రేపింది. ఇలా మైనంపల్లి మాట్లాడం వెనక ఏ వ్యూహాలు ఉన్నాయని కూడా బీయారెస్ లో చర్చ సాగుతోంది. ఇంకో ఐపు చూస్తే ఉప్పల్ సీటు విషయంలో కూడా హరీష్ రావు



కేటీయార్ ల మధ్య కొన్ని అభిప్రాయ భేదాలు వచ్చాయని అంటున్నారు. అవి ఒక పట్టాన తేలకపోవడానికి కారణ ఈ ఇద్దరు నేతల వైఖరి అంటున్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో చాలా సీట్ల విషయంలో ఈ ఇద్దరు మధ్యన విభేదాలు ఉన్నాయని అంటున్నారు. అయితే ఇలా హరీష్ రావు, కేటీయార్ ఇద్దరూ కొన్ని విషయాలలో గ్యాప్ పెంచుకుని డిఫరెన్సెస్ తో వ్యవహరిస్తూంటే పెద్దాయన కేసీయార్ మాత్రం ఇద్దరు నేతలను కూర్చోబెట్టుకుని అన్ని విషయాలలో సర్దుబాటు చేసి ముందుకు తీసుకెళ్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే బీయారెస్ లో కేసీయార్ తరువాత తరం చేతికి పగ్గాలు వస్తాయి అని ఒక రకమైన ప్రచారం ఉంది. దాంతో 2023 డిసెంబర్ లో జరిగే ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. ఈసారి బీయారెస్ గెలిస్తే కేసీయార్ ఎక్కువ కాలం సీఎం గా ఉండరని అంటున్నారు.

ఆయన తన వారసుడిని డిక్లేర్ చేసి సీఎం గా ప్రకటిస్తారు అని అంటున్నారు. దాంతో కేటీయార్ కి సీఎం చాన్సెస్ ఉంటాయని అంటున్న నేపథ్యంలో పార్టీ మీద గట్టి పట్టు ఉన్న హరీష్ రావు కూడా ఇపుడు అత్యంత కీలకం అవుతారు అని అంటున్నారు. దాంతో ఈ ఇద్దరు నేతలకు ఈ ఎన్నికలు ప్రాణప్రదంగా మారాహ్యి. అలాగే ప్రతీ సీటు విషయంలో ఎవరి విధేయులను వారు ప్రోత్సహిస్తూ వస్తున్నారు అని టాక్ బీయారెస్ లో నడుస్తోంది. అయితే రాజకీయ గండర గండడు అయిన కేసీయార్ ఉండడం వల్ల అన్నీ సర్దుబాటు చేస్తున్నారు కానీ హ్యాట్రిక్ విజయం సాధించి బీయారెస్ మరోమారు అధికారంలోకి వస్తే మాత్రం ఏమి జరుగుతుంది ఈ గ్యాప్ అన్నది ఇద్దరు నేతల మధ్య పెరుగుతుందా లేక ఏమవుతుంది అన్నదే ఇపుడు బీయారెస్ లో హాట్ హాట్ గా సాగుతున్న చర్చ అంటున్నారు.

# మూడు నెలల ముందు నుంచే 'జమిలి'పై కసరత్తు..!



## రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఉత్త నాటకమేనా?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిందా? మూడు నాలుగు నెలల ముందే ఈ అంశంపై పని ప్రారంభించిందా? రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఉత్త నాటకమేనా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. కొన్ని నెలలుగా బీజేపీ సీనియర్లతోపాటు కమిటీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి కదలికలను గమనిస్తే దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కారు ఎప్పుడో నిర్ణయించుకొన్నదని అర్థమవుతుంది. ఏదో చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం వ్యవహరిస్తున్నామని ప్రజలకు చెప్పేందుకే కమిటీ పేరుతో నాటకం మొదలుపెట్టిందని తెలుస్తున్నది.

**మూడు నెలల ముందు నుంచే :** జమిలి ఎన్నికలపై వారం క్రితం కేంద్రం చర్చకు తెరలేపింది. కానీ, దీనిపై అన్నిరకాల వ్యూహాలు సిద్ధం చేసుకొన్న తర్వాతే లీకులు ఇచ్చిందని పలు మీడియా రిపోర్టులు, పలువురు రాజకీయ విశ్లేషకుల మాటలనుబట్టి అర్థమవుతున్నది. జమిలి ఎన్నికలపై కమిటీ వేయబోతున్నట్టు, ఆ కమిటీకి రామ్‌నాథ్ కోవింద్‌ను చైర్మన్‌గా నియమించబోతున్నట్టు ఆయనకు మూడు నెలల ముందే కేంద్రం సమాచా రం ఇచ్చినట్టు తెలుస్తున్నది. అప్పటి నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్ల ను కలువటం, ఆయనను పలువురు బీజేపీ, ఆరెస్సెస్ నేతలు కలిసిన విషయాన్ని జాతీయ మీడియా బయటపెట్టింది. అంటే కేంద్రం పక్కా ప్రణాళిక ప్రకారం అన్నీ సిద్ధం చేసుకొన్న తర్వాతే కమిటీ వేసిందని స్పష్టమవుతున్నది.

**పూర్వరంగం సిద్ధం చేసిన కోవింద్ :** జమిలి ఎన్నికలపై వేసిన కమిటీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్.. ఈ అంశంపై ఇప్పటికే పూర్వరంగం సిద్ధం చేసినట్టు గత జూన్ నుంచి ఆయన కార్యకలాపాలను బట్టి తెలుస్తున్నది. జూన్ 9 నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్లతో వరుసగా సమావేశమవుతూ వస్తున్నారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల గవర్నర్లూ మోదీ సర్కారు నియమించినవారే. చాలా రాష్ట్రాల గవర్నర్లు కేంద్రానికి సామంతుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఎదుర్కొంటున్నారు. వీరిలో చాలామందిని కోవింద్ గత మూడు నెలల్లో కలువటం ఆసక్తి కలిగిస్తున్నది. ఆగస్టు 31న చివరగా బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్‌తో కోవింద్ సమావేశమయ్యారు. దీంతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ జమిలి ఎన్నికలకు ఎప్పుడో ముహూర్తం ఖరారు చేశాయని, పరిస్థితులను పూర్తిగా బీజేపీకి అనుకూలంగా మార్చే పనిని రామ్‌నాథ్ కోవింద్‌కు అప్పగించాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పూర్వరంగం మొత్తం సిద్ధమైన తర్వాతే కేంద్రం కమిటీ వేసిందని అనుమానిస్తున్నారు.

**బీజేపీ రాష్ట్రాల్లో ప్రభుత్వాల రద్దు? :** జమిలి ఎన్నికలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం సూచించింది. అంటే.. మరో 15 రోజుల్లో నిర్వహించే పార్లమెంటు ప్రత్యే క సమావేశాలలోపే ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అదే జరిగితే జమిలి ఎ న్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టే అవకాశం ఉన్నది. ఆ వెంటనే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అసెంబ్లీలను రద్దుచేయవచ్చని భావిస్తున్నారు. అలా ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చి ఇతర రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీను రద్దు చేయించే ఎత్తుగడ బీజేపీ వేస్తున్నదని విశ్లేషిస్తున్నారు. అందుకే రాష్ట్రాల గవర్నర్లతో రామ్‌నాథ్ కోవింద్ మూడు నెలలనుంచి వరుస భేటీలు నిర్వహించారని చెప్తున్నారు.

# సంపాదకీయం

## డాలర్ కు ఇక నూకలు చెల్లుతాయా?

ప్రపంచంలో వివిధ దేశాల వ్యాపార, వాణిజ్యాలు, చెల్లింపులు అమెరికన్ డాలర్లలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచ కరెన్సీగా డాలర్ ను అందరూ అంగీకరించడం వల్ల ఇలా జరుగుతోంది. అయితే ఇప్పుడు అమెరికా ప్రాభవం క్రమంగా క్షీణిస్తోంది. అమెరికా చెప్పినంత మాత్రాన.. అది చెప్పినట్టు తలాడించే దేశాలు కూడా ఇప్పుడు దాదాపు లేవు. ఈ నేపథ్యంలో అమెరికా డాలర్ కు కూడా నూకలు చెల్లినట్టేనని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డాలర్ కు దీటుగా చైనా కరెన్సీ యువాన్, భారత కరెన్సీ రూపాయి, రష్యా కరెన్సీ రూబుల్ దూసుకొస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచంలో వివిధ దేశాల్లో తన వస్తువులను కుప్పలు తెప్పలుగా పోస్తున్న చైనా ఆ దేశాలతో వాణిజ్యాన్ని డాలర్లలో కాకుండా యువాన్లలోనే చేస్తోంది. అంటే ఆ వస్తువులు కొన్న దేశాలు చైనా కరెన్సీ అయిన యువాన్లలో నగదు చెల్లించాలి. అలాగే భారత్ కూడా ఎక్కువ దేశాలతో కాకపోయినా రష్యా, ఇరాన్, ఒమన్ తదితర దేశాలతో రూపాయల్లో చెల్లింపులు జరుపుతోంది. ఆయా దేశాల నుంచి భారత్ కొంటున్న చమురుకు డాలర్లలో కాకుండా రూపాయిల్లోనే చెల్లింపులు చేస్తోంది. మరికొన్ని దేశాలతో సైతం ఇదే రకమైన ఒప్పందాలను కుదుర్చుకునే పనిలో ఉంది. ఫలితంగా భారత్ కు భారీ ఎత్తున కరెన్సీ ఆదా అవుతోంది. ప్రస్తుతం ఒక్క అమెరికన్ డాలర్ దాదాపు రూ.85 సమానంగా ఉన్న సంగతి తెలిసిందే. డాలర్లలో చెల్లించడం వల్ల అందుకు సమానమైన భారత కరెన్సీని చెల్లించాల్సి వస్తోంది. ఇప్పుడు భారత కరెన్సీలోనే చెల్లించేలా ఒప్పందాలు కుదుర్చుకోవడంతో ఇటు మనదేశానికి, అటు మనతో వాణిజ్యం చేసే దేశాలకు ప్రయోజనం కలుగుతోంది. తాజాగా యూఏఈ నుంచి 10 లక్షల పీపాల చమురుకు రూపాయల్లో చెల్లింపులు జరిపేందుకు భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇక రష్యా – ఉక్రెయిన్ యుద్ధంతో చాలా దేశాలు రష్యాపైన ఆంక్షలు విధించాయి. అమెరికా నేతృత్వంలోని నాటో దేశాలు, యూరోపియన్ యూనియన్ లోని పలు దేశాలు ఇందులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రష్యా కూడా ఆ దేశాలకు చమురు ఎగుమతులను నిలిపివేసింది. అతి తక్కువకే చైనాకు, భారత్ కు చమురు ఎగుమతులను చేస్తోంది. ఫలితంగా రూబుళ్లలో నగదు స్వీకరిస్తోంది. అమెరికా డాలర్ తో పోల్చితే రూబుల్ తక్కువే ఉండటం వల్ల భార్షై, చైనా భారీగా నగదును పొదుపు చేసుకోగలిగాయి. చాలా తక్కువ రేట్లకే రష్యా నుంచి ఈ రెండు దేశాలు చమురు కొనుగోలు చేశాయి. ఈ విషయంలో అమెరికా ఒత్తిడికి కూడా భారత్ తలొగ్గలేదు. తమ దేశ ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేసింది. తమ మధ్య వర్తక, వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలు బ్రిక్స్ కూటమిగా ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఈ కూటమిలో సభ్యత్వాన్ని చాలా దేశాలు ఆశిస్తున్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల్లో ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు సభ్యులుగా చేరాయి. డాలరుకు బదులుగా ప్రత్యామ్నాయ కరెన్సీల్లో తమ దేశాల మధ్య వ్యాపార, వాణిజ్యాలను ప్రోత్సహించాలని బ్రిక్స్ దేశాలు నిర్ణయించాయి. ఈ నిర్ణయంతో మొదట లాభం చైనాకే కలుగుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. దాని కరెన్సీ అయిన యువాన్ బలపడుతుందని అంటున్నారు. ఇప్పటికే తనపై అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు ఆంక్షలు విధించడంతో రష్యా పూర్తిగా చాలా అవసరాలకు చైనా పైనే ఆధారపడింది. చైనా కరెన్సీలోనే చెల్లింపులు జరిపి తనకు అవసరమైన వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. బ్రిక్స్ లో 12 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో చైనా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. చైనా తర్వాత దాదాపు నాలుగు లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో భారత్, పశ్చిమాసియా (సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ), చైనా, రష్యా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాల మధ్య స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం భారీగా పెరిగితే అమెరికా కరెన్సీ అయిన డాలర్ పెత్తనం ఈ దేశాల్లో తగ్గిపోతుంది. చైనా ఇప్పటివరకు 41 దేశాల కేంద్ర బ్యాంకులతో ద్వైపాక్షిక కరెన్సీ వినియోగ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఇతర దేశాలతో వాణిజ్య చెల్లింపులకు యువాన్ వాడకం 2014లో సున్నా కాగా, 2021 నాటికి అది 20 శాతానికి పెరిగిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వెల్లడించడం చైనా ప్రాబల్యం పెరుగుతుందనడానికి నిదర్శనం. కాగా అంతర్జాతీయ వాణిజ్యంలో చైనా వాటా 15 శాతం ఉండగా భారత్ వాటా కేవలం 1.8 శాతమే. భారత్ కూడా భారీ ఎత్తున ఇతర దేశాలకు చైనా స్థాయిలో ఎగుమతి చేయగలిగితేనే రూపాయికి అంతర్జాతీయ కరెన్సీగా విలువ లభిస్తుందని అంటున్నారు. లేదంటే ఏదో అతి తక్కువ దేశాలకే పరిమితం కావాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఇందుకు నిదర్శనం.. రష్యా మొదట్లో చమురును భారతీయ రూపాయల్లో విక్రయించినా, తన వద్ద పేరుకుపోయిన రూపాయి నిల్వలను ఏం చేసుకోవాలో తెలియని స్థితిలో చిక్కుకుంది. అందుకే యూఏఈ దిర్హామ్, చైనీస్ యువాన్లలోనూ చెల్లింపులు జరపాలని మనదేశాన్ని కోరింది. అంతర్జాతీయ వాణిజ్యం పరంగా అమెరికా తరవాతి స్థానం చైనాదే కావడం యువాన్ బలపడటానికి దోహదపడుతోందనే విశ్లేషణలు ఉన్నాయి. 2022లో అంతర్జాతీయ వాణిజ్యంలో 21 శాతం, బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యంలో 50 శాతం వాటా చైనాదే. అయితే చైనా కుటిల బుద్ధి ఇప్పుడిప్పుడే దాని దగ్గర రుణాలు తీసుకున్న దేశాలకు అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో చైనా కరెన్సీని అంతర్జాతీయ కరెన్సీగా అంగీకరించడానికి ఆయా దేశాలు ఒప్పుకుంటాయా అన్నది వేయి మిలియన్ 'డాలర్ల' ప్రశ్న.

# పోటీ ఎక్కడైనా.. విభాగం ఏదైనా..




ఖమ్మం : బ్యాడ్మింటన్ క్రీడ ఎక్కడైనా ఏ విభాగంలోనైనా ఛాంపియన్లు మేమే అంటున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాల పరంపర కొనసాగిస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారు బోనకల్లు అమ్మాయిలు.. ఈ ఏడాది గోదావరిఖనిలో జరిగిన సీనియర్ విభాగం, బోనకల్లులో జరిగిన జూనియర్, తాజాగా నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లోనూ విజేతలుగా నిలిచారు. రాష్ట్ర పోటీల్లో పాల్గొన్న బాలికలు అందరూ బోనకల్లు మండలానికి చెందినవారే కావడం విశేషం.

క్రీడా కారా?నా

పురాతన క్రీడ అయిన బాల్‌బ్యాడ్మింటన్‌కు బోనకల్లు పునరుజ్జీవం పోస్తోంది. క్రీడాకారుల తయారీ కేంద్రంగా పేరందుకుంటోంది. అంతటా యువత క్రికెట్పై మోజు కనబరుస్తూ ఆ క్రీడకు ప్రాధాన్యం ఇస్తుంటే ఇక్కడ తాము మాత్రం బాల్ బ్యాడ్మింటన్‌పై మక్కువ వీడరు. చిన్ననాటి నుంచే బాల్ బ్యాడ్మింటన్ సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సైతం సత్తా చాటుతున్నారు. ఇప్పటికే అనేక ఛాంపియన్‌షిప్‌లు కైవసం చేసుకున్న అమ్మాయిలు గత రెండేళ్లుగా సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో తమకు తామే సాటిగా నిలుస్తున్నారు. మరోవైపు చదువులోనూ రాణిస్తున్నారు. ఆటల్లో రాష్ట్ర, జాతీయ పతకాలు సాధించి క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువులు సాధించారు.

ఆటలో మేటి..సహస్ర, రాష్ట్ర జూనియర్ జట్టు కెప్టెన్

పిట్టకొంచెం ఆట ఘనం అన్నట్లు ఎనిమిదో తరగతి చదువుతున్న ముష్టికుంట్లకు చెందిన సహస్ర తనకు ఇష్టమైన క్రీడలో దూసుకుపోతోంది. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో జాతీయ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపింది. మంచిర్యాలలో జరుగుతున్న 41వ సబ్ జూనియర్ జాతీయ పోటీల్లో తెలంగాణ జట్టు నాయకురాలిగా నడిపిస్తోంది.

ప్రతిభా ప్రదర్శన..జ్యోతిర్మయి, 8వ తరగతి, సబ్ జూనియర్ రాష్ట్ర క్రీడాకారిణి

బోనకల్లుకు చెందిన జ్యోతిర్మయి పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ చూపింది. రెండేళ్లుగా సబ్ జూనియర్ బాలికల జట్టులో పాల్గొని జిల్లా తరపున ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించింది.

కీలకభూమిక..శశికళ, జాతీయ క్రీడాకారిణి

బోనకల్లు గ్రామానికి చెందిన శశికళ ఖమ్మంలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. ఇప్పటికే పలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోపాల్గొన్నారు. రెండేళ్లు సీనియర్ బాలికల పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకోవడంలో కీలక భూమిక వహించారు.

ఆటపై మక్కువ..శౌరమ్మ, జాతీయ క్రీడాకారిణి

బీపీఈడీ పూర్తిచేసిన శౌరమ్మ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. బోనకల్లులో చిన్ననాటి నుంచి బాల్ బ్యాడ్మింటన్ పట్ల మక్కువతో సాధన చేసి ఇప్పటికే సీనియర్, జూనియర్ విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలతో పాటు సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చూపారు. ప్రస్తుతం సీనియర్ జట్టులో ప్రధాన క్రీడాకారిణిగా ఉన్నారు.

# ఎంప్లాయిమెంట్ కార్డులు ఇక శాశ్వతం..



ఖమ్మం : ఇప్పటిదాకా ఎంప్లాయిమెంట్ కార్డులు పొందాలంటే ఆన్‌లైన్‌లో తగిన ధ్రువపత్రాలతో నమోదు చేసుకోవాలి. కార్డు వచ్చాక తిరిగి మూడు సంవత్సరాలకు రెన్యువల్ చేసుకోవటం తప్పనిసరి. ఈ విధానానికి స్వస్తి పలుకుతూ ఉపాధి కల్పన శాఖ నూతన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది. ఒకసారి కార్డు తీసుకున్న తర్వాత శాశ్వత ప్రాతిపదికన జారీ చేస్తున్నారు.

ఇదీ ఉద్దేశం..భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లోని ఉపాధి కల్పన కార్యాలయాల్లో ఇప్పటివరకు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకొని కార్డులు పొందారు. కొందరు రెన్యువల్ చేసుకుంటుండగా మరికొందరు విస్మరిస్తున్నారు. ఫలితంగా సీనియారిటీ కోల్పోతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఒకసారి ఎంప్లాయిమెంట్ కార్డు పొందిన వారు తిరిగి రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం కొన్ని కంపెనీలు ఉపాధి కార్డు ఆధారంగా ఉద్యోగులను భర్తీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీటి అవసరం మరింత పెరిగింది. గతంలో కార్డు తీసుకుని గడువు తీరినా రెన్యువల్ చేయని కార్డులు 2020 నుంచి 22 వరకు ఒక్క భద్రాద్రి జిల్లాలోనే సుమారు 6వేల వరకు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

54 ఏళ్ల వరకు..ఉపాధి కల్పన కార్యాలయం లైవ్ రిజిస్టర్‌లో పేర్లు నమోదై ఉన్న నిరుద్యోగులు తిరిగి కార్డులు రెన్యువల్ చేసుకునే పని లేకుండా అప్‌డేట్ చేశారు. అభ్యర్థికి 54 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఇది వర్తిస్తుంది. ఉన్నత చదువుల ధ్రువపత్రాలు, ఇంటి నంబరు, ఈ–మెయిల్, చరవాణి నంబరు తదితరాలు ఎప్పుడైనా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు. దాని ప్రకారం తిరిగి కొత్త కార్డు జారీ చేస్తారు. కొత్తవి పొందాలనుకునే వారు సైతం ఇదే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే ఆ వివరాలు ఉపాధి కల్పన కార్యాలయానికి చేరుతాయి. అధికారులు పరిశీలించి కార్డు మంజూరు చేస్తారు.

తప్పకుండా తీసుకోవాలివేల్పుల విజేత, భద్రాద్రి జిల్లా ఉపాధి కల్పన అధికారిణివిద్యార్హత ఆధారంగా ప్రతి ఒక్కరూ ఎంప్లాయిమెంట్ కార్డులను తప్పకుండా తీసుకోవాలి. శాశ్వత ప్రాతిపదికన అందిస్తుండటంతో అభ్యర్థులు రెన్యువల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్త కార్డు కోసం వెబ్‌సైట్‌లో సంబంధిత ధ్రువపత్రాలతో నమోదు చేసుకుంటే సరిపోతుంది. ఇదివరకే ఉన్నవారికి శాశ్వత పద్ధతిలో అప్‌డేట్ అవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో అభ్యర్థులు కచ్చితంగా కార్డు తీసుకోవాలి.

# తాగునీటికి కటకట..



ఖమ్మం : మణుగూరు పట్టణానికి తాగునీటి కటకట మొదలైంది. ఏటా మార్చి నెలాఖరులో గోదావరిలో నీటి ప్రవాహం తగ్గుతుంది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రవాహం తగ్గటంతో నీటి సరఫరాపై ప్రభావం పడింది. చినరాయిడెం ఇన్‌టేక్ వెల్ వద్ద మోటార్లకు నీరు పూర్తి స్థాయిలో అందటం లేదు. దీంతో మోటార్లను నిరంతరం నడిపించకుండా నీటి ఊట పెరిగినప్పుడల్లా నడిపిస్తూ సరఫరా చేస్తున్నారు.ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టాలి పట్టణంలో సాధారణంగా ప్రతి వార్డుకూ రెండు రోజులకోసారి గంటపాటు తాగునీటిని సరఫరా చేస్తుంటారు. దీన్ని ప్రస్తుతం అరగంటకు కుదించారు. ఫలితంగా వారం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరిలో నీటి ప్రవాహం క్రమేణా తగ్గుతున్న నేపథ్యంలో మణుగూరుకు నీటి సమస్య మరింత తీవ్రం కాకముందే నదిలో మరోవైపు ప్రవాహాన్ని యంత్రాల సాయంతో ఇన్‌టేక్ వైపు మళ్లించాలి. సింగరేణి సహకారంతో కొన్ని వార్డులకు నీటి సరఫరా చేసేలా ప్రణాళిక చేపట్టాలి. ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలి. పైపు లీకేజీలను నివారించాలి. బిరడాలు బిగించాలి పట్టణంలో నీటి కుళాయిలకు బిరడాలు లేవు. దీంతో కుళాయిల వద్ద నీరు వృథాగా పోతుంది. రాజుపేట, బాపనకుంట, ఇందిరానగర్, కాళీమాతా ఏరియా, పైలట్ కాలనీ వీధి తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. పురపాలక శాఖ బిరడాలు ఏర్పాటు చేస్తే కొంత నీటి వృథాను అరికట్టొచ్చు."తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తాం. అదేవిధంగా బోర్‌వెల్స్‌కి మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకొస్తాం. అందుకు కావాల్సిన బోర్ వెల్ మెటీరియల్స్ కూడా తెప్పిస్తున్నాం."మురళీకృష్ణ, కమిషనర్

# భగీరథ.. తీరని వ్యథ

జనగామ : అమృత్, అర్బన్ మిషన్ భగీరథ పథకం ద్వారా చివరి ఇంటివరకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా సుమారు రూ.620 కోట్లతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తాగునీటి పథకం పనులు చేపట్టారు. మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ల పర్యవేక్షణలో రాష్ట్రంలో పేరుమోసిన మూడు బడా సంస్థలు ఈ పనులు చేపట్టాయి. పనులు మొదలై దాదాపు మూడేళ్లు పూర్తయినా, ఇంకా కొనసాగుతునే ఉన్నాయి. శివారు కాలనీలు, 42 విలీన గ్రామాలకు మిషన్ భగీరథ తాగు నీళ్లు దరి చేరడం లేదు. నగరంలోని 66 డివిజన్లలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో పైపులైన్ల లీకేజీలు దర్శనమిస్తున్నాయి. నగర ప్రజలకు రోజూ తాగునీటి సరఫరా కలగానే మిగిలింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగునీరు వృథా అవుతోంది. ఇంజినీర్లు మాత్రం లీకేజీలే లేవంటున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అర్బన్ మిషన్ భగీరథ లీకేజీలు, సమస్యలపై బృందం క్షేత్రస్థాయి పరిశీలన కథనం ఇలా ఉంది.'

రోజుకు 30 మిలియన్ లీటర్ల వృథానగరంలో రోజూ 145–150 మిలియన్ లీటర్ పర్ డే(ఎంఎల్‌డీలు) క్లియర్ వాటర్ బయటకొస్తున్నాయి. సుమారు 30 ఎంఎల్‌డీల నీరు ఎక్కడికెళ్తుందో తెలియదు. లీకేజీలు, అక్రమ కనెక్షన్ల ద్వారా వృథా అవుతోంది. వీటిని అరికడితే 4–5 డివిజన్ల ప్రజలకు సరిపోతాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 150– 160 లీకేజీలు, పబ్లిక్ హెల్త్ శాఖ పరిధిలో 100–120 వరకు లీకేజీలుంటాయి.లీకేజీలపై రెండు శాఖల ఇంజినీర్లది వింత వాదన. మాది కంటే మాది కాదని ఎవరికి వారు తప్పించుకుంటున్నారు. ఇలాంటి లీకేజీలు 20– 30 వరకు ఉంటాయి.



ఇవిగో సాక్ష్యాలు

రంగశాయిపేట పెద్ద మహంకాళి ఆలయం నుంచి ఉర్సు బొడ్రాయి వరకు కొత్తగా వేసిన పైపులైన్లు దెబ్బతిన్నాయి. అరకిలో మీటరు దూరంలో 12 లీకేజీలు ఏర్పడ్డాయి. ఆరేడు నెలలుగా నీళ్లు వదలగానే రహదారి జలమయమవుతోంది. ఉర్సు ఎస్సీ కాలనీ, ప్రతాప్‌నగర్, కాపువాడ, భక్షిమహల్ గల్లీ, కరీమాబాద్, నానామీయతోట, కామునిపెంట, ఎస్ఆర్ఆర్‌తోట, శాంతినగర్, శివనగర్ ప్రాంతాల్లో సరిగ్గా నీటి సరఫరా జరగడం లేదు. వరంగల్ రామన్నపేట, పెద్దమోరీ, రఘునాథ్ కాలనీ, ఓఎస్‌నగర్, పోతననగర్ ప్రాంతాల్లో లీకేజీలున్నాయి. దేశాయిపేట జోన్ పరిధిలోని విలీన గ్రామాల్లో కొత్తగా వేసిన పైపులైన్ల ద్వారా నీటి సరఫరా జరగడం లేదు. 36వ డివిజన్ పుప్పాలగుట్ట, చింతల్, ముత్యాలమ్మ గుడి వీధిలో నాలుగు లీకేజీలున్నాయి. రంగంపేట, కాపువాడ, భద్రకాళినగర్‌లో నీటి సరఫరా అంతంత మాత్రమే.అండర్ రైల్వేగేటు జోన్ పరిధిలోని విలీన గ్రామాలు, పాతబస్తీలో ఎక్కువ శాతం లీకేజీలు మిషన్ భగీరథవేనని కార్పొరేటర్లు అంటున్నారు. కాజీపేట, హనుమకొండ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో లీకేజీల సమస్య ఎక్కువగా ఉంది.

నగరంలో ఇచ్చిన కుళాయి కనెక్షన్లలో 25– 30వేలు వినియోగంలో లేవు. కొన్నిటికి ఆన్ అండ్ ఆఫ్‌లు లేవు.

పైపుల్లో కలుస్తున్న మురికి నీరు దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లిలో కొన్నిచోట్ల లీకేజీలు ఏర్పడడం వల్ల నీళ్లన్నీ రోడ్డు వెంట పోతున్నాయి. బురదతో కూరుకుపోవడంతో నీటి సరఫరాను నిలిపి వేశారు. గ్రామంలో నాలుగేళ్లుగా డైరెక్టు పంపింగ్ సిస్టమ్ ద్వారా గ్రామస్థులకు నీటిని సరఫరా చేస్తున్నారు. భగీరథ నీటికి నోచుకోవడం లేదు ఖానాపురం మండలం బుధరావుపేటలో ధర్మారావుపేట రోడ్డు వైపు ఉన్న ఇళ్లకు నేటికీ భగీరథ నీరు అందడంలేదు. తాళ్లగడ్డ ప్రాంతంలో వేసిన ప్రధాన పైప్‌నకు మరమ్మతులు చేయకపోవడంతో పూడిపోయి తరచూ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. పైప్‌లైన్ పనులు, మరమ్మతులు చేయించిన రూ.12లక్షల బిల్లులు ఇప్పటికీ ఇవ్వనందున కొత్తగా ఏ పనులు చేయలేకపోతున్నారు.ఆకులతండా వాసులు చేతిపంపులపై, చెరువు నీటిపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైను లీకేజీలు ఏడాదికి సుమారు 15 వరకు ఉంటున్నాయి. ఈ లెక్కన ఏటా పంచాయతీ మీద రూ.15వేల నుంచి 20వేల వరకు భారం పడుతోంది. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పైపులైన్లు పలు చోట్ల పగిలి తాగునీరు వృథాగా పోతోంది. మూడో వార్డులో జాతీయ రహదారి పక్కన ఐదు నెలలుగా తాగునీరు సరఫరా చేసే పైపులైన్ పగిలి నీరు కలుషితం అవుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. 9వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనుల కారణంగా పైపులైన్ దెబ్బతిని నీరు వృథా అవుతోంది.నర్సంపేటలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ లీకేజీతో తారు రోడ్డుపై నీళ్లు వరదలా పారుతున్నాయి. నిత్యం ఒక హెచ్‌పీ మోటారు పోసే నీళ్లు ఏడేళ్లుగా వృథా అవుతున్నాయి. 365 జాతీయ రహదారి నిర్మించిన రెండేళ్లకు దాని కింద వేసిన పైపులైన్ లీకేజీ అయింది. దానిని మరమ్మతు చేసేందుకు ఎన్‌హెచ్ అధికారులు అనుమతి కోరితే ఇవ్వకపోవడంతో ఏడేళ్లుగా శుద్ధ జలాలు ఇలా పారుతున్నాయి.వల్లభ్‌నగర్‌లో ప్రధాన జాతీయ రహదారి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం వెళ్లే మార్గంలోని జనావాసాలకు నీటిని సరఫరా చేసే పైపులైన్, గేట్‌వాల్వ్ దెబ్బతిన్నాయి. వీటిని బాగు చేయాలంటే ఎన్‌హెచ్ అధికారులు అనుమతి ఇవ్వనందున నీళ్లు లీకేజై గుంతలో నిండిన మురికి నీరు పైపుల్లో కలిసి వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నర్సంపేట, ఖానాపురం, దుగ్గొండి వర్ధన్నపేట, నర్సంపేట రూరల్

## ప్రజారోగ్యం.. లీకేజీలతో చెలగాటం

జనగామ : వేసవిలోకి అడుగిడుగుతున్నాం.. భానుడు తన ప్రతాపాన్ని చూపబోతున్నాడు.. ప్రజల దాహార్తికి తోడు నీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం నగర, పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తోంది. అన్ని ప్రాంతాలకు నీరు అందకపోవడం ఒక ఎత్తయితే దెబ్బతిన్న పైపులైనులకు తోడు వాల్వ్‌ల లీకేజీతో నీటికి కటకట నెలకొంది.. మరోవైపు కలుషిత నీరు సరఫరా అవుతోంది. కుళాయిల ద్వారా నీరందనప్పుడు ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్లు లేదా సమీప నీటి వనరులపై ఆధారపడక తప్పడం లేదు. ఎక్కడ పడితే అక్కడ ఏర్పడుతున్న లీకేజీలు, వాటి నివారణలో జరుగుతున్న జాప్యం వెరసి ప్రజారోగ్యం ప్రశ్నార్థకమవుతోంది. జిల్లాలో నీటి సరఫరా తీరుతెన్ను, లీకేజీల సమస్యపై పలు ప్రాంతాల్లో నిర్వహించిన పరిశీలనలో అధికార యంత్రాంగం డొల్లతనం కళ్లకు కట్టింది.

# వైద్య విద్యకు సిద్ధం

సిరిసిల్ల : జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల ప్రారంభానికి సిద్ధమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కళాశాలల్లో 2023–24 విద్యా సంవత్సరం తరగతులను ఈ నెల 15న వర్చువల్ పద్ధతిలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వంద ఎంబీబీఎస్ సీట్లకు గాను 85 శాతం రాష్ట్ర విద్యార్థులకు, 15 శాతం ఆల్ ఇండియా (నేషనల్) కోటా కింద కేటాయించారు. నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులతో వీటి భర్తీ జరుగుతుంది. తొలి విడత కౌన్సెలింగ్‌లో 59 మంది రాష్ట్ర విద్యార్థులు, ఆరుగురు నేషనల్ కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందారు. రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో వైద్య కళాశాల, ఆసుపత్రి అనుబంధ నిర్మాణాల కోసం ప్రభుత్వం 2022 ఆగస్టు 8న రూ.166 కోట్లు మంజూరు చేసింది. రెండు విడతల తనిఖీల తరవాత 2023 మే 11న జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) వైద్య కళాశాలను అనుమతులిచ్చింది. సిరిసిల్ల–కామారెడ్డి రెండో బాహ్యవలయ రహదారి పక్కన ప్రభుత్వం 35 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రూ.40 కోట్లతో ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తి చేశారు. తొలి ఏడాది తరగతుల నిర్వహణకు మూడు విభాగాలకు



కావాల్సిన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థుల వసతి గృహ భవనాలు పూర్తయ్యే వరకు వారి కోసం సర్ధాపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని కేటాయించారు.

బోధనా సిబ్బంది నియామకం ఇలా...

వైద్య విద్యార్థుల తరగతుల బోధనకు ఆచార్యుల నియామకాలు పూర్తయ్యాయి. ప్రిన్సిపల్, ముగ్గురు ప్రొఫెసర్లు, ఏడుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది సహాయక ప్రొఫెసర్ల నియామకం చేపట్టారు. 23 విభాగాలకు అవసరమైన సిబ్బంది నియామకం జరిగింది. ప్రతి సంవత్సరం దశల వారీగా బోధనా సిబ్బంది నియామకం చేపట్టనున్నారు. మొదటి సంవత్సరం అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ తదితర తరగతులు జరుగుతాయి. మొదటి ఏడాది దాదాపు వైద్య కళాశాలలోనే తరగతులు ఉంటాయి. రెండో సంవత్సరం నుంచి తరగతులతోపాటు జిల్లా జనరల్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలపై శిక్షణ ఉంటుంది. ఇందుకోసం కళాశాలకు అనుబంధంగా 350 పడకలతో సిద్ధం చేసిన జిల్లా జనరల్ ఆసుపత్రిని వినియోగిస్తారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్, బోధనా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు ముగ్గురు రెసిడెంట్ వైద్యులు ఆసుపత్రి నిర్వహణతోపాటు ప్రజలకు మెరుగైన వైద్యసేవల ందించడంలో నిమగ్నమై ఉంటారు. ఆన్‌లైన్‌లో ఓపీ, ఐపీల ఆధారంగా విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్సలను పరిశీలిస్తారు. జిల్లా ప్రజలకు కరీంనగర్, హైదరాబాద్ స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి.వసతి ఏర్పాటు

ప్రవేశాలు పొందిన విద్యార్థులకు తరగతులు, వసతి ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఆదేశాల మేరకు ఈ నెల 15న తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నాణ్యమైన బోధన అందించేందుకు కృషి చేస్తున్నాం.చంద్రశేఖర్, ప్రిన్సిపల్, వైద్య కళాశాల

# ప్రజారోగ్యానికి పెద్దపీట

దుబ్బాక : స్వచ్ఛ పురపాలికలే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోంది. అందులోభాగంగా 'మన ఆరోగ్యం – మన చేతుల్లోనే' నినాదంతో దుబ్బాక పురపాలికలో మానవ విసర్జితాల ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం (ఎఫ్ఎస్‌టీపీ–ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మాణం పూర్తయింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి దుంపలపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఒక ఎకరం స్థలంలో రూ.73 లక్షల పట్టణ ప్రగతి నిధులతో ప్లాంటు నిర్మాణం చేపట్టారు. 2021 డిసెంబర్ 25న రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు ప్లాంటు పనులకు శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) వారి ఆధ్వర్యంలో అధికారులు టెండరు ఖరారు చేశారు.

ఆరోగ్యకర వాతావరణంలో

ఇళ్లలో నిండిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మానవ మల వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా ఈ కేంద్రానికి తరలించనున్నారు. వివిధ పద్ధతుల్లో వ్యర్థాలను దశల వారీగా శుద్ధి చేస్తారు. వాటితో సేంద్రియ ఎరువు తయారు చేస్తారు. ఎరువును పంట పొలాల్లో విరివిగా వినియోగించుకోవచ్చు. స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధించడం ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల నిర్మాణం జరిగి, వినియోగం పెరిగింది. ఫలితంగా నేడు ఇళ్లలో నిండిన మరుగుదొడ్డికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మలాన్ని కొందరు వ్యాపారులు ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తూ, పట్టణ శివారు ప్రాంతాలు, గ్రామ చెరువుల్లో పారవేయడం ద్వారా ప్రజలు అనారోగ్యాలకు, వ్యాధులకు గురవుతున్నారు. దీనిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలను నిర్మిస్తోంది.

60 శాతం పూర్తి

హుస్నాబాద్ పురపాలిక పరిధిలో స్థానిక ఎల్లమ్మ చెరువు మత్తడి సమీపంలో రూ.కోటి వ్యయంతో మానవ విసర్జితాల ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ కేంద్రానికి సంబంధించి ప్రహరీ, ఇతర గదుల నిర్మాణాలు పూర్తి చేశారు. ఇందులో శుద్ధీకరణకు ఉపయోగించే యంత్రాలను అమర్చాల్సి ఉంది. ఈ యంత్రాలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సెప్టెంబరులోనే దీని నిర్మాణం పూర్తి చేసేందుకు గడువు నిర్ణయించినట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికార వర్గాలు తెలిపాయి.

ప్రధానంగా ఆరు రకాల యంత్రాలు

దుబ్బాక పురపాలికలో 20 నెలల క్రితం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కేంద్రం ఎట్టకేలకు పూర్తి స్థాయిలో వివిధ యంత్ర పరికరాల బిగింపుతో ప్రారంభానికి సిద్ధమైంది. ఈ కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణం, దానిలో మానవ మల వ్యర్థాలను శుద్ధి చేసేందుకు నాలుగు గదులను నిర్మించారు. ఆరు రకాల యంత్రాలను ఈ కేంద్రంలో బిగించారు. ట్రాన్స్‌ఫర్ స్టేషన్, క్లారిఫైయర్, ఎయిర్ బ్లోయర్, థర్మల్ ప్రాసెసింగ్ మీటర్లు, కన్వేయర్ మోటార్లు, స్లడ్జ్ స్క్రూ కన్వేయర్ యంత్రాలు ఏర్పాటు చేశారు. నీటి వ్యర్థాల నిల్వకు మూతలతో కూడిన సంపులను నిర్మించారు. కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా మట్టితో చదును చేశారు. ఉపయోగకరమైన మొక్కలు పెంచనున్నారు. పది రోజుల్లో చిన్నపాటి పనులు పూర్తి చేసి, అతి త్వరలో కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎఫ్ఎస్‌టీపీ కేంద్రంలో వివిధ యంత్ర పరికరాల బిగింపు ప్రక్రియ పూర్తయిందని.. పక్షం రోజుల్లోపు ప్రారంభిస్తామని దుబ్బాక కమిషనర్ గణేశ్‌రెడ్డి తెలిపారు.

# పోస్టులు 280... ఖాళీలు 151




గోదావరిఖని : పట్టణ స్థానిక సంస్థల్లో ఇంజినీరింగు, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, రెవెన్యూ విభాగాలే అత్యంత కీలకం. ఆయా విభాగాల్లోని ఖాళీలు భర్తీ చేయకపోవడంతో నిర్వహణపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రామగుండం నగరపాలికలో మొత్తం 280 పోస్టులు మంజూరు కాగా అందులో కేవలం 129 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగతా 151 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవల వీఆర్‌ఏలను జూనియర్ అసిస్టెంట్లుగా భర్తీ చేయడంతో ఆయా విభాగాల్లో కొంత మేరకు కొరత తీరినట్లయింది. వార్డుల్లోని సమస్యలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు తీసుకుంటూ ప్రజలకు నగరపాలికకు అనుసంధానంగా ఉండాల్సిన వార్డు అధికారుల పోస్టులు సైతం ఖాళీగానే ఉన్నాయి. నిరంతరంగా పారిశుధ్య పనులను పర్యవేక్షించాల్సిన శానిటరీ మేస్త్రీ/జవాన్ పోస్టులు మొత్తం ఖాళీ కాగా ఒప్పంద ఉద్యోగులతో కాలం వెల్లదీస్తున్నారు. సుమారు 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోఉన్న రామగుండం నగరపాలిక అవసరాలకు సరిపడేలా పారిశుద్ధ్య కార్మికులు(పబ్లిక్ హెల్త్ వర్కరు) పోస్టులను మంజూరు చేయకపోగా, మంజూరు అయిన పోస్టుల్లోనూ సగం వరకు ఖాళీగానే ఉన్నాయి. ఇతర ప్రాంతాల్లోని పట్టణ స్థానిక సంస్థల నుంచి ఏడుగురు ఉపనియుక్తంతో రామగుండం కార్పొరేషన్‌లో పనిచేస్తున్నారు.

ఒప్పంద సేవలతోనే..

రామగుండం నగరపాలికలో మొత్తం 280 పోస్టులకు గాను 129 మంది మాత్రమే పనిచేస్తుండగా ఒప్పంద విధానంలోనే 619 మంది పనిచేస్తున్నారు. ఇందులో పారిశుద్ధ్య నిర్వహణ విభాగంలో సహాయ పర్యవేక్షకులు, డ్రైవర్లు, కార్మికులు మొత్తం 498 మంది పనిచేస్తుండగా నీటి సరఫరా, విద్యుత్తు, కార్యాలయంలో మరో 121 మంది పనిచేస్తున్నారు. వీరికి ప్రతి నెల సుమారుగా రూ.1.2 కోట్లు నగరపాలిక సాధారణ నిధుల్లోంచి జీతాలు చెల్లిస్తున్నారు. నగరపాలికకు ఆదాయాన్ని సమకూర్చడంలో కీలకమైన రెవెన్యూ విభాగంలో 19 మంది బిల్ కలెక్టర్లకు గాను కేవలం ఇద్దరు మాత్రమే విధుల్లో ఉన్నారు. వీరి స్థానంలో ఒప్పంద బిల్ కలెక్టర్లు నగరంలో పన్నులు వసూలు చేసుకువస్తేనే రామగుండం నగరపాలిక ఖజానా నిండేది. ఈ విభాగాన్ని పర్యవేక్షించాల్సిన రెండు రెవెన్యూ, మూడు అప్పర్ డివిజన్ రెవెన్యూ అధికారుల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. నగరపాలికలోని వివిధ విభాగాల్లో నిర్వహణను పర్యవేక్షించాల్సిన సూపరింటెండెంటు పోస్టులు ఏడు కాగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల వీఆర్‌వోలను వార్డు అధికారులుగా పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించారు. దీని ప్రకారంగా రామగుండం నగరపాలికకు 31 వార్డు అధికారుల పోస్టులు మంజూరు కాగా కేవలం ఐదుగురు మాత్రమే విధుల్లో ఉన్నారు. 26 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. హరితహారం నిర్వహణలో కీలకమైన హార్టికల్చర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు పోస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటరు పోస్టులు ఖాళీగా ఉండడంతో ఒప్పంద ఉద్యోగులతో పనులు నిర్వహిస్తున్నారు.

నగరపాలిక నిర్వహణపై ప్రభావం

పట్టణ స్థానిక సంస్థల నుంచి ప్రజలు కోరుకునే సేవల్లో పారిశుద్ధ్యం అత్యంత ప్రధానమైనది. ఈ విభాగంలోనే పోస్టులు ఖాళీగా ఉండటంతో పూర్తిగా ఒప్పంద కార్మికులపైనే ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. పారిశుద్ధ్య పనుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. అత్యంత విశాలమైన రామగుండం నగరపాలికలో పారిశుద్ధ్య నిర్వహణకు సరిపడేలా పోస్టులు మంజూరు చేయకపోయినా, మంజూరైన పోస్టుల్లోనూ సగం వరకు ఖాళీగా ఉండటంతో పనుల నిర్వహణ ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెత్త తరలింపులో కీలకమైన పబ్లిక్ హెల్త్ వర్కర్లు(పారిశుద్ధ్య కార్మికులు) 85 పోస్టులు కాగా కేవలం 47 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారి స్థానంలో పోస్టులు భర్తీ కాకపోవడంతో ఏటా ఈ విభాగంలో ఖాళీల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆరుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే ఉన్నారు. శానిటరీ సూపర్‌వైజర్, హెల్త్ అధికారి పోస్టులు మొత్తం ఖాళీయే. శానిటరీ మేస్త్రీ/జవాను పోస్టులు మొత్తం 18 భర్తీచేయాల్సి ఉంది. ఇంజినీరింగు విభాగంలో ఏడుగురు అసిస్టెంట్ ఇంజినీర్లు ఉండాల్సి ఉండగా కేవలం నలుగురే పనిచేస్తున్నారు. ముగ్గురు డీఈలకు ఇద్దరే పనిచేస్తుండగా అందులో ఒకరు గత చాలా రోజులుగా సెలవులోనే ఉన్నారు. ఐదుగురు ఎలక్ట్రికల్ హెల్పర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరే పనిచేస్తున్నారు. ముగ్గురు జూనియర్, ఇద్దరు సీనియర్ అకౌంటెంట్ల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. పట్టణ ప్రణాళిక విభాగంలో ఆరుగురు టి.పి.బి.ఒ.లు ఉండాల్సి ఉండగా మొత్తం ఖాళీయే. రామగుండంలో పట్టణ ప్రణాళిక పర్యవేక్షకులు నలుగురు ఉండగా వారందరికీ ఇతర మున్సిపాలిటీల్లో అదనపు బాధ్యతలు అప్పగించడంతో స్థానికంగా ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి పోస్టులు భర్తీచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# నిర్వాసితుల జాబితా కొలిక్కి వచ్చేనా!



గోదావరిఖని : అదనపు టీఎంసీ కాలువ నిర్మాణంలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం చెల్లింపులో భాగంగా దేశాయపల్లిలో ఆర్‌అండ్‌ఆర్ జాబితా (సోషియో ఎకనామిక్ సర్వే)పై గ్రామ సభ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గతంలో రెండు సార్లు గ్రామసభ నిర్వహించగా నిర్వాసితులు తమ అభ్యంతరాలు తెలపడంతో ముందుకు సాగలేదు. మరోవైపు జాబితాలో అనర్హులకు చోటు కల్పించారని, ఇందుకోసం గ్రామ సభలో ఎలాంటి అభ్యంతరాలు రాకుండా ఉండేందుకు పలువురు నాయకులు ముందస్తుగానే అవగాహనకు వచ్చి సయోధ్య కుదుర్చుకున్నట్లు ప్రచారం ఉంది.కాళేశ్వరం అదనపు టీఎంసీ కాలువ నిర్మాణంలో భాగంగా దేశాయపల్లిలో వరద కాలువకు అవతలివైపు ఉన్న ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందించడంలో భాగంగా అధికారులు ఏడాది క్రితం గ్రామంలో (సోషియో ఎకనామిక్ సర్వే) ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వాసితుల నివాసం, వృత్తి, ఇతర వివరాలు నమోదు చేసుకోవడంతోపాటు రేషన్, ఆధార్ కార్డు, ఇతర ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ సమయంలో ముంపునకు గురవుతున్న ఇళ్లలో కాకుండా మరో చోట నివాసం ఉంటున్న వ్యక్తులు పరిహారం కోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక్కో నిర్వాసిత కుటుంబానికి 75 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.6.60 లక్షల పరిహారం, ఇంటి నిర్మాణానికి రూ. 1.25 లక్షలు చెల్లిస్తామని ప్రకటించారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కాలనీ కోసం భూసేకరణ చేయడానికి వరద కాలువ సమీపంలో 11 ఎకరాలు పీఎన్ (ప్రిలిమినరీ నోటిఫికేషన్) ప్రచురించారు. కాగా ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) పరిహారం కోరితే రూ.12 లక్షలు చెల్లిస్తామన్నారు.


రెండు రకాలుగా దరఖాస్తులు

ముంపునకు గురవుతున్న నిర్వాసితుల్లో కొంత మంది ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) కింద పరిహారం చెల్లించాలని కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దారు కార్యాలయాల్లో దరఖాస్తులు ఇచ్చారు. మరికొంత మంది తమకు ఇళ్లు నిర్మించుకోవడానికి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏర్పాటు చేసి స్థలం కేటాయించాలని అర్జీలు పెట్టుకున్నారు. ఈ మేరకు గతంలో నిర్వహించిన గ్రామ సభలోనూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కోసం కొంత మంది పట్టుబట్టారు.

అనర్హులకు చోటు?ఆర్‌అండ్‌ఆర్ జాబితా గెజిట్ ప్రచురించడంలో భాగంగా రెవెన్యూ అధికారులు గతంలో రెండు సార్లు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఇందులో నిర్వాసితులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మొదటగా 119 మంది నిర్వాసితులతో జాబితా రూపొందించగా తర్వాత 133 మందితో రెండో జాబితా, 144 మందితో మూడో జాబితా తయారు చేశారు. ఇలా మూడు విధాలుగా తయారు చేయడంపై పలువురు ప్రశ్నించారు. గతంలో నిర్వహించిన రెండు గ్రామ సభల్లో జాబితాలోని పేర్లను అధికారులు చదవలేదు. ఈసారైనా పేర్లు వెల్లడిస్తారా? లేదా అన్న చర్చ సాగుతుంది.అర్హులకే అందిస్తాంఆర్‌అండ్‌ఆర్ జాబితా (సోషియో ఎకనామిక్) సర్వేపై గ్రామ సభ నిర్వహించి నిర్వాసితుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తాం. జాబితాలో అనర్హులున్నట్లు మా దృష్టికి వస్తే విచారణ చేపట్టి తొలగిస్తాం. అర్హులకు మాత్రమే పరిహారం అందిస్తాం. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఓటీఎస్ పరిహారం కావాలని కోరితే ఉన్నతాధికారులకు సమస్య నివేదిస్తాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిహారం చెల్లింపులు చేపడతాం. జాబితాలోని పేర్లపై అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి.మధుసూదన్, ఆర్డీవో, వేములవాడ

# అదే వాన.. తప్పని హైరానా!

కరీంనగర్ : ఉమ్మడి జిల్లాలో వర్షాల జోరు కొనసాగుతోంది. పదే పదే కురుస్తున్న జల్లులు జన జీవనాన్ని స్తంభింపజేశాయి. మబ్బులతో కూడిన వాతావరణం ఉండగా సాయంత్రం వేళ మాత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రెండో రోజు కూడా భారీ వర్షం కురవడంతో పలు చోట్ల వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. లోతట్టు వంతెనలపై నుంచి ప్రవాహపు జోరుండటంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జగిత్యాల జిల్లాలో బలమైన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలకూలాయి. రహదారిపై అడ్డంగా పడిన భారీ వృక్షాలతో వాహనాల రాకపోకలు అవస్థలు ఎదురయ్యాయి. ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం పెరగడంతో పలు వాగులు స్థాయిని మించి ప్రవహించాయి. చిన్ననీటి వనరులైన చెరువులకు చాలా చోట్ల గండి రూపంలో ముప్పు తలెత్తింది. రుద్రంగి మండలం మానాలలోని కోమటి చెరువు మత్తడి ప్రాంతంలో గండి పడి నీరు వృథాగా పోతోంది. కరీంనగర్, కోరుట్ల, జగిత్యాల, రామగుండం, సిరిసిల్ల పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి జనాలు ఇబ్బంది పడ్డారు. పలు చోట్ల వరి పంటలు నీట మునిగాయి.



నీరు నిల్వకుండా చూడండి : కమిషనర్


కార్పొరేషన్ : నగర వీధుల్లో వర్షానికి నీరు నిల్వకుండా, డ్రైనేజీల్లో చెత్తా చెదారం లేకుండా చూడాలని నగర పాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, వరద నిలుస్తున్న ప్రాంతాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ గంగాధర్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు రాజమనోహర్, ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు ఉన్నారు.

# దాచి.. దాగుడుమూతలు!

మెదక్ : వనదుర్గమ్మ బంగారం, వెండిని ఇంట్లో భద్రపర్చుకున్న ఏడుపాయల ఆలయ కార్యనిర్వాహణ అధికారి (ఈవో) సార శ్రీనివాస్ వ్యవహారం రోజురోజుకు మలుపు తిరుగుతోంది. కేవలం ఏడుపాయల ఆలయానికి సంబంధించిన బంగారు, వెండి అంశమే కాకుండా గతంలో పని చేసిన కౌడిపల్లి మండలం తునికి నల్లపోచమ్మ ఆలయానికి సంబంధించిన ఆభరణాలను అప్పగించలేదు. శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి చెందిన మూడు తులాల బంగారు నెక్లెస్‌ది సైతం వెలుగులోకి వచ్చింది. మొత్తానికి ఏడుపాయల అమ్మవారి నగల విషయంలో చేసిన పొరపాటు ఆయన మెడకు చుట్టుకుంటోంది.

బాధ్యతలు అప్పగించకుండా..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం దేవాదాయశాఖ 6–ఏ(2) విభాగంలోకి వస్తుంది. పెద్ద ఆలయం కావడంతో గ్రేడ్–1 స్థాయి కార్యనిర్వాహణ అధికారి(ఈవో) ఉండాలి. కానీ కొన్నేళ్లుగా గ్రేడ్–2 స్థాయి అధికారులే సదరు బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ఏడుపాయలకు గతేడాది జనవరిలో గ్రేడ్–1 ఈవో రవికుమార్ బదిలీపై రాగా, ఈవోగా ఉన్న సార శ్రీనివాస్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో రవికుమార్ సిద్దిపేట జిల్లాకు వెళ్లారు. ఏడుపాయల్లో జూనియర్ సహాయకుడిగా పదేళ్ల పాటు పని చేయగా, శాఖ పరీక్షలు రాసి గ్రేడ్–2 స్థాయికి చేరారు. ఏళ్లుగా అక్కడ పని చేయడంతో ప్రతి విషయంపై



పట్టు ఉంది. ఉత్సవాల సమయాల్లో వస్తువులు కొనే బాధ్యతలను గతంలో సిబ్బందికి అప్పగించేవారు. కానీ శ్రీనివాస్ ఈవోగా చేరాక అన్నింటినీ ఈయనే కొనుగోలు చేయడంతో సిబ్బందితో బేదాభిప్రాయాలు వచ్చాయి.

ఆభరణాలు వెనక్కి ఇచ్చేలా..

తునికి నల్లపోచమ్మకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి 5 తులాల బంగారు నెక్లెస్, కిలో వెండితో తయారైన తాంబూలం బహూకరించారు. అవి సార శ్రీనివాస్ వద్దే ఉన్నాయి. 2016 ఏప్రిల్ నుంచి 2019 నవంబరు 20 వరకు తునికి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా పని చేశారు. నాలుగేళ్లుగా వాటిని తన వద్దే ఉంచుకోవడం అనుమానాలకు తావిస్తోంది. తునికి ఆలయ ఖాతా నర్సాపూర్‌లోని ఓ బ్యాంకులో ఉంది. విషయం పత్రికల్లో రావడంతో ఈవో శ్రీనివాస్.. జూనియర్ సహాయకుడు వెంకట్‌రెడ్డికి ఫోన్ చేసి, ఆభరణాలు అప్పగిస్తానని చెప్పడంతో.. ఈవో మోహన్‌రెడ్డి సెలవులో ఉన్నారని, తాను స్వాధీనం చేసుకోలేనని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. సాయంత్రం శ్రీనివాస్ ఆలయానికి వెళ్లి ఆభరణాలు అప్పగిస్తానని మరోసారి జూనియర్ సహాయకుడిని విజ్ఞప్తి చేయగా.. ఈవోకు అప్పగించాలని సూచించినట్లు సమాచారం. జూన్ 28న నెక్లెస్, తాంబూలం విషయమై ప్రస్తుత ఈవో మోహన్‌రెడ్డి దేవాదాయ శాఖ కమిషనర్‌కు లేఖ సైతం రాశారు.

ఆ తర్వాత శివ్వంపేటలోని ఇండియన్ బ్యాంకుకు వెళ్లారు. చాకరిమెట్ల ఆంజనేయ స్వామి మూడు తులాలకు పైగా నెక్లెస్‌ను లాకర్‌లో భద్రపర్చారా, లేదంటే లాకర్‌ను తెరిచి చూశారానేది తేలడం లేదు. బ్యాంకు సిబ్బంది గోప్యత పాటిస్తున్నారు. లాకర్ సౌకర్యం ఉన్న వారే తెరిచి చూసుకునే అధికారం ఉంటుందని, అందులో ఏవి భద్రపరుస్తున్నారో తమకు తెలియదని సిబ్బంది బదులివ్వడం కొసమెరుపు. చివరకు నెక్లెస్‌ను తూకం వేయించడం అనుమానాలకు తావిస్తోంది.

టెంట్ బిల్లు చెల్లించక..

చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయ బాధ్యలను సార శ్రీనివాస్ చూస్తున్నారు. 2018–20 వరకు ఈవోగా ఉండగా, ఆ తర్వాత 2021లో తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్మించిన సహకార సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సమయంలో, హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని గోమారానికి చెందిన ఓ టెంట్‌హౌస్ నిర్వాహకుడు టెంట్ వేశారు. ఇందుకైన బిల్లు రూ.3.90 లక్షలు చెల్లించారు. ఇంకా రూ.1.60 లక్షల బకాయి ఉంది. ఛైర్మన్ చెప్పిన ప్రకారం టెంట్‌హౌస్ యజమానికి పూర్తి బిల్లు చెల్లించానని ఈవో శ్రీనివాస్ తెలిపారు.

# అన్నదాతకు ఊరట

దుబ్బాక : వరుణుడు రెండో రోజూ కరుణ చూపాడు.వర్షం మొదలవగా.. ఊపందుకుంది. పలు ప్రాంతాల్లో జలవనరులు నిండుగా పారుతున్నాయి. పొలాల్లోకి నీళ్లుచేరాయి. కొన్ని చోట్ల వంతెనలు దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కేంద్రం మెదక్‌లో ప్రధాన రోడ్ల జలమయం అయ్యాయి. పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. స్థానిక చమాన్ నుంచి బస్సు డిపోకు వెళ్లే మార్గంలో భారీగా నీరు నిలిచిపోయాయి. పాపన్నపేట మండలంలో మోస్తరు వర్షం కురిగిసింది. నెల రోజుల తర్వాత వాన కురవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.శివ్వంపేట మండలంలో చెరువులు, కుంటలు నిండాయి. కొన్నిచోట్ల అలుగు పారాయి. వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. వెల్దుర్తి ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీళ్లు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

జిల్లాలో పలు చోట్ల పొలాల్లోకి నీళ్లు చేరడంతో జలమయంగా మారాయి. పెద్దశంకరంపేట, చేగుంట, చిలప్‌చెడ్, వెల్దుర్తి తదితర మండలాల్లోని పత్తి, వరి పొలాలు నీట మునిగాయి.కౌడిపల్లి మండలం వెంకట్రావ్‌పేట, రాయిలాపూర్, సదాశివపల్లి చెరువులు అలుగులు పారుతున్నాయి. నర్సాపూర్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నీళ్లు నిలవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. చేగుంట పెద్ద చెరువు అలుగుపారింది. చిలప్‌చెడ్ మండల కేంద్రంలో పాటు చండూర్, చిలప్‌చెడ్, సామ్లతండా, ఫైజాబాద్ గ్రామాల్లో ఇళ్ల మధ్య వాన నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిట్కుల్ గ్రామ శివారులోని కొత్త వంతెన వద్ద వరద ఉధృతి పెరిగి సాగుచేసిన వరి పొలాలు జలమయం అయ్యాయి. కొల్చారం మండలం రంగంపేట ఉన్నత పాఠశాల ఆవరణ చెరువును తలపించింది. టేక్మాల్ శివారులో ఓ చెట్టు విద్యుత్తు తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పాడింది. స్థానిక రైతు వేదిక వద్ద వర్షం నీరు నిలిచింది.

# ఐదు రోజుల్లో డ్రోన్ ఫ్లైయింగ్‌పై శిక్షణ

కొత్తగూడెం: ఐదు రోజుల్లోనే డ్రోన్ ఫ్లైయింగ్‌లో శిక్షణ.. ఏడు రోజుల్లో పొలాల్లో మందుల పిచికారీపై పూర్తిస్థాయి మెలకువలు అందిస్తున్న మారుత్‌డ్రోన్స్ అంకుర సంస్థ యువ రైతులకు సాంకేతికంగా తోడ్పాటునందిస్తోంది. డ్రోన్స్ ద్వారా ఉపాధి పొందాలనుకునే సర్వీస్ ప్రొవైడర్లు, నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయంలో దిగుబడి పెంచుకోవాలనుకునే రైతులకు ఐదు నుంచి ఏడు రోజుల్లోనే డ్రోన్ లైసెన్సులు అందజేస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 500 మందికి పైగా.. ఇతర రాష్ట్రాల్లో 300 మందికి శిక్షణ ఇచ్చిన ఈ సంస్థ తాజాగా.. డీజీసీఏ అనుమతి పొందిన 'ఏజీ 365ఎస్ కిసాన్‌డ్రోన్' (మల్టీయుటిలిటీ అగ్రికల్చర్ స్మాల్ కేటగిరీ డ్రోన్) ద్వారా



శిక్షణ అందించేందుకు సిద్ధమైంది. 25 కిలోల కంటే తక్కువ బరువు ఉండే ఈ డ్రోన్ ఫ్లైయింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు తాజాగా డీజీసీఏ అనుమతి పొందింది.

పదేళ్ల గడువుతో లైసెన్సు.. డీజీసీఏ తాజా నిబంధనల ప్రకారం డ్రోన్ ఫ్లైయింగ్ చేయాలంటే 18 ఏళ్ల వయసు, పాస్‌పోర్టు తప్పనిసరి. ఐదు రోజుల్లో ఫ్లైయింగ్‌లో మెలకువలు పొందిన తర్వాత ఇన్‌స్ట్రక్టర్లు, అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించిన తర్వాత పదేళ్ల వ్యవధి కలిగిన లైసెన్సులు జారీ చేస్తారు.

'ఏజీ 365 కిసాన్‌డ్రోన్'...చిన్న, మధ్యస్థ విభాగంలో బ్యాటరీతో పనిచేస్తుంది. దీన్ని వ్యవసాయంలో, డ్రోన్ శిక్షణ కోసం వినియోగించేందుకు అనుమతి పొందింది. ఇలా రెండు ధ్రువీకరణలు అందుకున్న తొలి డ్రోన్ ఇదే. ఈ డ్రోన్‌కు 22 నిమిషాల పాటు ఎగిరే సామర్థ్యం ఉంది. దీనిద్వారా పంట పొలాల్లో మందు పిచికారీ సులభమవుతుంది. రైతులకు పొలాల వద్దే శిక్షణ అందిస్తున్నాం. ఏడు రోజుల్లో సొంతంగా అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌తో డ్రోన్ కొనుగోలులో రైతులకు తక్కువ వడ్డీకే రూ.10లక్షల వరకు, సర్వీస్ ప్రొవైడర్లకు రూ.2కోట్ల వరకు రుణాలు అందిస్తున్నాయి. రుణాలు ఎలా పొందాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రేమ్ కుమార్, మారుత్‌డ్రోన్స్ సంస్థ వ్యవస్థాపకుడు

# శునకాలకు శస్త్రచికిత్స కేంద్రాలు

మణుగూరు : జంతువుల జననాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని మణుగూరు, పాల్వంచ, ఇల్లెందు పురపాలికల్లో ఏబీసీ(యానిమల్ బర్త్ కంట్రోల్) కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. ఇటీవల నిర్వహించిన సమావేశంలో కొత్తగూడెం మినహా మిగిలిన పురపాలికల్లో ఏబీసీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫలితంగా అధికారులు ఆ దిశగా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటయితే ముఖ్యంగా పట్టణాల్లో కుక్కల సంతతి సంఖ్య తగ్గనుంది.

జిల్లాకు ఒక్కటే ఆధారం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటి వరకు ఏబీసీ కేంద్రం కొత్తగూడెంలో మాత్రమే ఉంది. నాలుగు పురపాలికలకు ఒక్కటే ఏబీసీ కేంద్రం కావడంతో మిగిలిన పురపాలికాల్లో శునకాల సంతతి గణనీయంగా పెరిగింది. ఒక్క ఏబీసీ కేంద్రం ద్వారానే నాలుగు పురపాలికల్లో కుక్కలను పట్టి వాటికి శస్త్రచికిత్స చేయడం కష్టంగా మారింది. శస్త్రచికిత్స అనంతరం ఒక్కో కుక్కను మూడు నుంచి అయిదు రోజులపాటు ఏబీసీ కేంద్రంలో ఉంచి, వాటి ఆరోగ్య పరిస్థితిని గమనించాల్సి ఉంటుంది. ఇటీవల కుక్కల దాడులు పెరగడంతో ఇల్లెందు, మణుగూరు, పాల్వంచ పురపాలికలు కొత్తగూడెం ఏబీసీ కేంద్రంతో ఒప్పందం కుదర్చుకున్నాయి. ఒక్కో కుక్కను పట్టి శస్త్రచికిత్స



చేసినందుకు రూ.1,650 ఖర్చు అవుతుంది.

స్థలాలు దొరికేనా?

జిల్లాలోని పురపాలికల్లో ఏబీసీ కేంద్రాలు ఏర్పాటు చేయటానికి అనువైన స్థలాలు దొరకుతాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో ఏబీసీ కేంద్రం ఏర్పాటుకు అర ఎకరం స్థలం అవసరం పడనుంది. ఇప్పటికే పురపాలికల్లో స్థలాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఒక్కో ఏబీసీ కేంద్రంలో విశాలంగా షెడ్డు లేదా భవనం, శస్త్రచికిత్స గది, జంతువుల సంరక్షణ గది నిర్మించాల్సి ఉంది. గతంలో పురపాలికల్లో క్రీడా ప్రాంగణాలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు నెలకొల్పాలనే ప్రతిపాదన ఉన్న స్థలాల కొరతతో అవన్నీ ఏర్పాటు చేయటం సాధ్యపడలేదు. ఏబీసీ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలాల కోసం పురపాలక శాఖ మళ్లీ అన్వేషించాల్సి ఉంది.ప్రణాళికలు రూపొందిస్తున్నాం..ఉమామహేశ్వరరావు, పుర కమిషనర్, మణుగూరుకలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరులో ఏబీసీ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఎంత ఖర్చు కానుందో అంచనావేసి పంపిస్తాం. స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులను కోరతాం.

# హామీ నెరవేరేదెప్పుడు..?



కొత్తగూడెం: అనేక మంది విద్యార్థులను ఇంజినీర్లుగా తీర్చిదిద్దిన ఘనత పాల్వంచలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (కాకతీయ వర్సిటీ అనుబంధం) సొంతం. ప్రాధాన్యమున్న మైనింగ్ కోర్సుల అధ్యయనాలకు పెట్టిందిపేరు. ఇంతటి ప్రఖ్యాతి గాంచిన కళాశాల కొన్నేళ్లుగా ప్రభుత్వ ఆదరణకు నోచుకోవటం లేదు. శిథిలావస్థకు చేరిన భవనాలు, అసౌకర్యాలతో కూడిన ప్రయోగశాలలు, ఇరుకైన వసతిగృహాలు, అధ్యాపకుల కొరత వంటి సమస్యలు కళాశాలను వేధిస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో భద్రాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తిస్థాయి ఇంజినీరింగ్ కళాశాలగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

త్రిసభ్య కమిటీ ప్రతిపాదనలు ఇలా..

సీఎం ప్రకటనతో కదిలిన అధికార యంత్రాంగం ప్రొఫెసర్ గోపాల్‌నాయక్ (సివిల్ ఇంజినీరింగ్, ఓయూ), ప్రొఫెసర్ విజయ్‌కుమా ర్‌రెడ్డి (మెకానికల్, జేఎన్టీయూ), పి.రామయ్య(కేయూ)తో కూడిన నిపుణుల కమిటీని ఫిబ్రవరిలో నియమించింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన త్రిసభ్య కమిటీ.. కళాశాల అభివృద్ధికి రూ.75 కోట్లు అవసరమని ప్రతిపాదించింది. అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల కోసం తక్షణం రూ.51.31 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి సూచించింది.

విద్యార్థుల ఆందోళన

ఇప్పటికీ ఏడు నెలలు గడిచినా అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పాల్వంచ వచ్చిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను రోడ్డుపై అడ్డగించారు. వైద్య కళాశాల, కొత్త కలెక్టరేట్ నిర్మాణం కోసం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వందలాది ఎకరాలను ప్రభుత్వం వినియోగించుకుందని తెలిపారు. సమస్యలతో నెట్టుకొస్తున్న ఇంజినీరింగ్ కళాశాలకు మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవటం సరికాదని వాపోయారు. త్రిసభ్య కమిటీ ప్రతిపాదనల మేరకు కళాశాల అభివృద్ధికి రూ.75 కోట్లను ప్రభుత్వం కేటాయించాలని ప్రిన్సిపల్ పి.చందర్ కోరుతున్నారు.

పాఠం చెప్పేదెవరు?

ఖమ్మం గ్రామీణ మండలం బారుగూడెంలో ఏర్పాటు చేసిన పాలేరు జేఎన్టీయూలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు బ్రాంచిల్లో 198 సీట్లకు 75 మంది చేరారు. తొలిరోజు తరగతులకు 29 మంది హాజరయ్యారు.

వసతులు భళా..

ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం తరగతుల నిర్వహణకు మహ్మదీయ కళాశాలను ప్రభుత్వం అద్దెకు తీసుకుంది. ఇక్కడ విశాలమైన 40 తరగతి గదులున్నాయి. ప్రయోగశాలలు, కార్యశాలలు, వసతిగృహాల నిర్వహణకు అనుకూల పరిస్థితులున్నాయి. క్రీడా ప్రాంగణం సైతం అందుబాటులో ఉంది. పరిపాలన భవనాలకు అవసరమైన గదులు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇప్పటివరకు ప్రిన్సిపల్‌ను తప్ప ఇతర బోధన, బోధనేతర సిబ్బందిని ప్రభుత్వం కేటాయించకపోవటం గమనార్హం. బోధన, బోధనేతర సిబ్బందిని ప్రభుత్వం త్వరలో నియమిస్తుంది. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటివరకు చేరిన విద్యార్థులతో తరగతులను నిర్వహిస్తాం. కళాశాల ఆవరణలో బాలబాలికలకు విడివిడిగా వసతిగృహాలు ఏర్పాటు చేశాం. పాలేరు, మహబూబాబాద్ జేఎన్టీయూ కళాశాలల్లో సీట్ల భర్తీకి ఈనెల శుక్రవారం (ఈనెల 8) వరకు హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంకు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ జరుగుతోంది. డి.రమేశ్, ప్రిన్సిపల్, జేఎన్‌టీయూ, పాలేరు

# బియ్యం.. ఇవ్వం..!



ఖమ్మం : పౌరసరఫరాల సంస్థ లెక్కల ప్రకారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ (కేఎంఎస్) ఈనెల 30వ తేదీతో ముగుస్తుంది. అక్టోబరు 1 నుంచి కొత్త కేఎంఎస్ ప్రారంభమవుతుంది. గత అక్టోబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబరు వరకు ఖరీఫ్, రబీ సీజన్లలో పౌర సరఫరాల సంస్థ రైతుల నుంచి కొన్న ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగించి, గడువులోగా మిల్లుల్లో మర పట్టించి బియ్యం తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఏటా జరిగే ప్రక్రియ. ఏవైనా అసాధారణ పరిస్థితుల్లో ప్రభుత్వం గడువు పొడిగించవచ్చు. గడువు ముంచుకొస్తున్నా ఖమ్మం జిల్లాలో చాలామంది మిల్లర్లు సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం పౌరసరఫరాల సంస్థ, ఎఫ్‌సీఐకి అప్పగించక మీన మేషాలు లెక్కిస్తున్నారు. అసలు ఆ మిల్లర్ల వద్ద ధాన్యం ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఖరీఫ్ ధాన్యం మర పట్టలేని మిల్లర్లు గత రబీ సీజన్‌లో తీసుకున్న ధాన్యం గుట్టలుగా పేర్చి అలాగే నిల్వ చేశారు. మరి రబీ ధాన్యం మర పట్టి బియ్యంగా మార్చేందుకు ఇంకెంత సమయం కోరతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఎక్కువ కాలం ధాన్యం నిల్వ చేయడంతో రంగు మారి బియ్యం నాణ్యత తగ్గే ప్రమాదముంది. అదే జరిగితే నష్టం ఎవరు భరించాలో ప్రభుత్వం తేల్చుతుంది.

ఖరీఫ్‌లో 67 శాతం సరకే ఇచ్చారు

గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 7 పార్ బాయిల్డ్, 57 రా రైస్ మిల్లులకు 2,72,593 మెట్రిక్ టన్నుల ధాన్యం పౌర సరఫరాల సంస్థ అధికారులు ఇచ్చారు. మిల్లర్ల నుంచి 1,82,637 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా శుక్రవారం వరకు 1,22,611 మె.ట (67.1 శాతం) మాత్రమే మిల్లర్లు ఇచ్చారు. ఇంకా 60,026 మె.ట ఈనెలాఖరు వరకు పౌరసరఫరాల సంస్థ, ఎఫ్‌సీఐ గోదాములకు రవాణా చేయాల్సి ఉంది.

గత రబీ సీజన్‌కు సంబంధించి 64,545 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 1015 మె.ట బియ్యం మాత్రమే (1.6 శాతం) ఇచ్చారు.

మచ్చుకు కొన్ని..నేలకొండపల్లి మండలంలోని ఓపార్ బాయిల్డ్ రైస్‌మిల్లు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇవ్వాల్సిన బియ్యంలో 16 శాతమే వచ్చింది.

కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగులోని ఓ పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి కేవలం 29 శాతం సరకు మాత్రమే వచ్చింది.

నేలకొండపల్లి మండలంలోని ఓ రా రైస్‌మిల్లు నుంచి కేవలం 18 శాతం బియ్యమే వచ్చింది.

గత ఖరీఫ్ ధాన్యం సేకరణ గత నవంబర్ నుంచి జనవరికి ముగిసింది. ఇప్పటివరకు మిల్లర్లు 67 శాతం బియ్యమే ఇచ్చారు. మిగిలిన 30 రోజుల్లో 33 శాతం బియ్యం తిరిగి ఇవ్వడం సాధ్యమేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక రబీ సీజన్ బియ్యం ఎప్పటికి ఇస్తారో తేలాల్సి ఉంది. ఖరీఫ్ సీజన్‌లో బియ్యం తీసుకునేందుకు ఎఫ్‌సీఐ అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని, బియ్యం దిగుమతి చేసుకోవడం లేదని మిల్లర్లు వాపోతున్నారు.

గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మిల్లర్ల నుంచి ఇంకా 30 శాతానికిపైగా బియ్యం రావాల్సి ఉంది. కొన్ని మిల్లుల నుంచి తక్కువ బియ్యం వచ్చింది. ఆ మిల్లుల నుంచి త్వరగా తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి బియ్యం రప్పించడంతో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నాలుగో స్థానంలో ఉంది. మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి లక్ష్యం విధించాం. ఎఫ్‌సీఐ అధికారులు వివిధ కారణాలతో బియ్యం దిగుమతి చేసుకోవటం లేదు. ఘంటా శ్రీలత, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, ఖమ్మం

# అందుకున్న చోటు నుంచే..



కొత్తగూడెం: కిష్టారం పశు వైద్యశాలలో గొర్రెల యూనిట్లను పంపిణీ చేయగా రాత్రికి రాత్రే కొందరు లబ్ధిదారులు వాటిని మారుబేరానికి తరలించేందుకు యత్నించారు. ఏపీలోని అన్నవరం, తుని ప్రాంతాల నుంచి రెండు వాహనాల్లో 12 యూనిట్ల గొర్రెలను కిష్టారం తీసుకొచ్చి స్థానికంగా ఉన్న పశువైద్యశాలలో అధికారులు పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్‌లో 10 పెద్ద గొర్రెలు, మరో 10 చిన్నగొర్రె పిల్లలు, ఒక పొట్టేలు ఉన్నాయి. ఏడు యూనిట్ల లబ్ధిదారులు జీవాలను ఇళ్లకు తీసుకెళ్లారు. మిగిలిన అయిదు యూనిట్లను ఒక్కో యూనిట్‌ను రూ.లక్ష చొప్పున చల్లపల్లి సంతలో బేరం పెట్టేందుకు వాటి లబ్ధిదారులు నిర్ణయించారు. తీసుకొచ్చిన వాహనాల్లోనే తరలించేందుకు ప్రయత్నించగా విషయం బయటకు పొక్కింది. ఇదేమని ప్రశ్నిస్తే అధికారులు తమకు అంతగా ఆరోగ్యంగాలేని గొర్రెలను అందజేశారన్నారు. కిష్టారం తీసుకొచ్చే సమయంలో ఒకటి మృతి చెందిందన్నారు. ఇక్కడి వాతావరణానికి బతకవని, చేసేదేమీ లేక బేరం పెట్టినట్లు లబ్ధిదారులు బాహాటంగానే చెప్పారు. ఏడాది క్రితం యూనిట్‌కు రూ.48వేల చొప్పున డీడీలు చెల్లించి ఎదురు చూశామని, వీటితో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇదిలా ఉండగా పశువైద్యశాలకు వెళ్లిన మీడియాను చూసి అప్పటివరకు అక్కడే ఉన్న వాహనాలు వెనుదిరిగి వెళ్లిపోయాయి. పెంట్లం నుంచి కొందరు మారు బేరం చేసే వ్యక్తులు కూడా వచ్చి బేరం ఆడి కుదరక వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ విషయమై కిష్టారం పశువైద్యురాలు సాహిత్యను వివరణ కోరగా యూనిట్లను పంపిణీ చేసి వెళ్లిపోయామని, మారుబేరం సంగతి తెలియదని సమాధానమిచ్చారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. ఘటనా స్థలికి వచ్చిన జనసేన సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండి నరేశ్, మండల అధ్యక్షుడు ఆళ్ల నరేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం గొల్ల, కురుమలకు గొర్రెల యూనిట్లు ఇస్తున్నామని పెద్దఎత్తున ప్రచారం చేస్తూ ఇలా బలహీనమైనవి అందజేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. తక్షణమే నాణ్యమైన జీవాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భూముల క్రమబద్ధీకరణ వేగవంతం

భూపాలపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలకు అదనపు ఆదాయ వనరులు అందుతున్నాయి. నివాస స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తు చేసుకున్న వారు మున్సిపాలిటీలకు డబ్బులు చెల్లిస్తున్నారు. అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం రెండున్నరేళ్ల క్రితం దరఖాస్తులు ఆహ్వానించింది. కోర్టు జోక్యంతో అప్పట్లోనే నిలిచిపోయింది. అప్పట్లో ఒక్కొక్కరు వెయ్యి చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వారందరికీ మున్సిపల్ అధికారులు ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సమాచారం ఇస్తున్నారు. తమ ప్లాటును అధికారికంగా రెగ్యులరైజ్ చేసుకోవడానికి దరఖాస్తుదారులు ఆసక్తి చూపుతున్నారు. అయితే, రూ.వేలకు వేలు చెల్లించాల్సి రావడంతో మధ్యతరగతి, పేదవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో కొందరు ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారు. ఈ ప్రక్రియ స్థానికంగా నత్తనడకన సాగుతోందని గుర్తించిన అధికారులు మరింత వేగం పెంచేలా ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. పిల్లలు చదువుకునేందుకు విద్యారుణం, ఇతరత్రా వాటి కోసం బ్యాంకర్లు కూడా ఎల్ఆర్ఎస్ ధ్రువపత్రాలను అడుగుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో చెల్లించాల్సి వస్తోందని కొందరు చెబుతున్నారు.

అనధికార ప్లాట్లు 3500భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనధికార లెక్కల ప్రకారం 3500 వరకు ప్లాట్లు ఉన్నాయి. రెండున్నరేళ్ల క్రితం నివాస స్థలాల రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా పురపాలక సంఘం పరిధిలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్ అనుమతి లేని వెంచర్లలో మరో 850లపైగానే ప్లాట్లు ఉంటాయని అంచనా.. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో ఇప్పటివరకు 60 మందికి అధికారులు సమాచారం ఇచ్చారు. ఇందుకోసం అధికారులు బ్యాంకుల్లో ప్రత్యేక ఖాతాలు తెరిచారు. క్రమంగా మున్సిపాలిటీ ఖాతాలోనే డబ్బులు జమకావడంతో మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం కలుగుతుందని యోచిస్తున్నారు.

రూ.వేలల్లో చెల్లింపులు

సొంతంగా గూడు కట్టుకోవాలన్న ఆశతో వేలాది మంది నిరుపేదలు, మధ్యతరగతి వారు, కార్మికులు, చిరు వ్యాపారులు తాము పోగు చేసుకున్న మొత్తంతో ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ మేరకు కొత్తగా భూపాలపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇంకా చాలా మంది పట్టణంలోని మంజూరునగర్, కుందూరుపల్లి, బీసీ కాలనీ, భాస్కర్‌గడ్డ, సీఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లో వివిధ జిల్లాలకు చెందిన వారు, స్థానికులు కొందరు లే అవుట్ అనుమతి లేని వెంచర్లలోనే ప్లాట్లు కొనుగోలు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ కోసం ఒక్కో ప్లాటు యజమాని అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటికే తమ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం, కూతుళ్ల వివాహాలు, ఇతరత్రా అవసరాల కోసం కొందరు అమ్మేసుకున్నారు. దీంతో క్రమబద్ధీకరణ కోసం కొందరు రాకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ లేకుంటే రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని అధికారులు సబ్ రిజిస్ట్రార్‌కు నివేదిక పంపించారు. ఇంటి నిర్మాణ అనుమతులు రావాలంటే కొనుగోలు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ చేసుకోవాల్సిందే..

అవకాశాన్ని వినియోగించుకోవాలి..

– పి.సునిల్, పట్టణ ప్రణాళిక అధికారి

ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఎల్ఆర్ఎస్ అనుమతులు తప్పనిసరి. ఇందుకోసం డబ్బులు చెల్లించాలని సమాచారం అందుకున్న వారంతా మున్సిపాలిటీ ఖాతాలో నిర్ణయించిన ఫీజు జమ చేయాలి. ఇలా క్రమబద్ధీకరణ చేసుకోకుంటే అక్రమ ప్లాట్ల కిందనే లెక్కగడతాం.. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దీనివల్ల వచ్చే మున్సిపాలిటీ ఆదాయంతో పాలకవర్గం అనుమతితో 'పుర' ప్రజల మౌలిక సదుపాయాల కోసం ఖర్చుచేసే అవకాశం ఉంటుంది.

# లక్నవరానికి దేవాదుల జలాలు వచ్చేనా?

భూపాలపల్లి : దేవాదుల నీటిని రామప్ప నుంచి లక్నవరం చెరువులోకి తరలించే ప్రక్రియ అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. జలాల తరలింపు ప్రతిపాదనలకే పరిమితమైంది. భూ సేకరణ ముందుకు సాగడం లేదు. ఏళ్లు గడుస్తున్నా లక్నవరం ప్రాంత రైతుల ఆశలు కలగానే మిగిలాయి.

పరిహారం తీసుకోవడానికి రైతుల విముఖత

భూ సేకరణ జరిగి రెండేళ్లు కావస్తుంది. రైతులకు ఇంకా నష్ట పరిహారం అందలేదు. పరిహారం నిధులు మంజూరైన విడుదల కాలేదు. ఇటీవల నిధుల చెక్కు సిద్ధమైంది. కానీ ప్రస్తుత పరిస్థితిలో రైతులు ఆ పరిహారాన్ని స్వీకరించడానికి సుముఖంగా లేరు. రెండేళ్ల కిందటికి భూముల



విలువకు ఇప్పటికి చాలా తేడా ఉంది. ఈ కారణంగా పరిహారం పెంచాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించాలనే ఆలోచనలో రైతులు ఉన్నారు. భూ సేకరణ నోటిఫికేషన్ ఇచ్చి రెండేళ్లు దాటింది. ఆ నోటిఫికేషన్ చెల్లుబాటు కాదనే వాదనలున్నాయి.

100 ఎకరాలు కోల్పోతున్న రైతులు

రామప్ప నుంచి ఫీడర్ చానల్ ద్వారా లక్నవరం చెరువులోకి నీటిని విడుదల చేయాలనేది ప్రభుత్వ నిర్ణయం. ఇందులో భాగంగా ఫీడర్ చానల్ నిర్మాణం చేస్తే సుమారు 100 ఎకరాలు భూమి రైతులు కోల్పోవాల్సి వస్తోంది. ఇందులో ములుగు మండలం కాసిందేవిపేట రెవెన్యూ గ్రామం పరిధిలో 48.30 ఎకరాలు, ఇంచెర్లలో 52.30 ఎకరాల భూమిని 203 మంది రైతులు వదులుకోవాల్సి వస్తోంది. సుమారు 4.850 కిలోమీటర్ల పొడవు కాల్వ తవ్వి నీటిని తరలించేందుకు నిర్ణయించారు. కాసిందేవిపేటలో 54 మందికి రూ.1.20 కోట్లు, ఇంచెర్లలో 149 మందికి రూ. 2.53 కోట్లు ప్రభుత్వం పరిహారం చెల్లించాల్సి ఉంది.

గతంలో నిలిచిన పనులురైతులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు సాగే పరిస్థితులు కనిపించడం లేదు. గతంలో పనులు ప్రారంభించాలని గుత్తేదారు ప్రయత్నించి విఫలమైనారు. పరిహారం చెల్లించేంత వరకు పనులు చేపట్టవద్దని రైతులు అభ్యంతరం చెప్పారు. పనులకు అనుకూలమైన వేసవి కాలం ముగిసింది. పనులు ప్రారంభం కావాలంటే మరో ఏడాది వేచి చూడాల్సిన పరిస్థితి. భూముల విలువతో పనులు విలువ కూడా పెరిగింది.

# పాలు తగ్గే.. కల్తీ పెరిగే

సూర్యాపేట : ఒకప్పుడు ప్రతి రైతు ఇంటా ఒక్కటైనా పాడిగేదె ఉండేది. వాటితో వచ్చే పాలు ఆ పల్లె వాసులకు సరిపోయేవి. కాలంతోపాటే చోటు చేసుకున్న మార్పులతో పల్లెల్లో పాడిగేదెలు కనుమరుగయ్యాయి. మారుమూల గ్రామంలో సైతం పాల ప్యాకెట్లు అమ్మకానికి అందుబాటులోకి వచ్చేశాయి. పాల ఉత్పత్తి పడిపోయినా వినియోగం పెరగడమే తప్ప తగ్గిందే లేదు. అయితే ఈ లోటును కృత్రిమ పాలు పూడుస్తున్నాయి! హైదరాబాద్ మహానగరానికి ఆనుకుని ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల వందల లీటర్ల కల్తీ పాలు తయారు చేస్తూ పలువురు పట్టుబడిన ఘటనలు తెలిసినవే. ఇంకా పట్టుబడని వారెందరో.. వారు విచ్చలవిడిగా కల్తీ పాలు తయారు చేస్తూ ప్రజారోగ్యానికి చేటు చేస్తున్నారు. వీరిని పట్టుకుని, కల్తీని అరికట్టే అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తుండటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం పక్షాన పాడి పరిశ్రమకు ప్రోత్సాహం తగ్గడం, పల్లెల్లో పశువుల మేతకు, వాటిని తిప్పడానికి స్థలాలు తగ్గిపోవడం, శ్రమకు తగ్గ ఫలం లేదని రైతు కుటుంబాలు ఆసక్తి చూపకపోవడం.. తదితర కారణాలతో స్వచ్ఛమైన పాలు అనే పదం వినపడటం లేదు.

రాయితీకి ఎదురుచూపులు!

ఉమ్మడి జిల్లాలో లీటరు పాలను రూ.70కి పైగానే విక్రయిస్తున్నారు. కానీ వాటి ఉత్పత్తి వ్యయం కూడా ఎక్కువే అవుతోంది. పాడి గేదెల ధరలు కూడా మండిపోతున్నాయి. ఓ స్థాయి పాడి గేదె కొనుగోలుకు రూ.50 వేలు వెచ్చించాల్సిందే. పశుగ్రాసం పెంచడానికి వ్యవసాయ క్షేత్రాలు తగ్గిపోతున్నాయి. పాడి పశువులకు మేపడానికి స్థలాలు కొరవడుతున్నాయి. సాగునీటి వనరులు విస్తృతంగా పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది.



ప్రస్తుత యాసంగి సాగు విస్తీర్ణాన్ని పరిశీలిస్తే 13.14 లక్షల ఎకరాల్లో పంటలు వేసినట్లు వ్యవసాయ శాఖ తాజా నివేదిక వెల్లడించింది. ఇది సాధారణ సాగుతో పోలిస్తే 50 శాతం అధికం కావడం గమనార్హం. సాగైన మొత్తం పంటల్లో 90 శాతానికి పైగా వరి పంట ఉంటోంది. అయితే యంత్రాలతో వరి కోత వల్ల అధిక శాతం వరి గడ్డి వృథా అవుతోంది. ఫలితంగా పశుగ్రాసానికి కొరత తప్పడం లేదు. పాడి పశువులకు వ్యాధులు వస్తే చికిత్సకు రైతులకు అవస్థలు తప్పడం లేదు. పశువైద్యశాలల్లో సిబ్బంది, వైద్యుల కొరత వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం పాడి పరిశ్రమలోని సమస్యలపై దృష్టి సారిస్తే కల్తీ పాల నుంచి విముక్తి లభిస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో.. ఉమ్మడి జిల్లాలో 5,39,406 పాడి పశువులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటి నుంచి రోజు వారీగా 14,67,800 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా. ఈ పాలల్లో సగం వరకు విజయ డెయిరీ, నార్మాక్స్, ఇతర ప్రైవేటురంగ డెయిరీలు సేకరిస్తుండగా.. మిగతావి ఇళ్లకు సరఫరా అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రస్తుత జనాభా అవసరాలకు రోజుకు 15 లక్షల లీటర్లు వచ్చినా సరిపోవని అధికారులు అంచనా వేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగం ఇళ్ల వారు ప్యాకెట్ పాలనే ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పాడి గేదెల కొనుగోలుకు రాయితీ రుణాలు, ప్రభుత్వ డెయిరీలు సేకరించే పాలకు సర్కారు గతంలో ప్రకటించిన లీటరుకు రూ.4 ప్రోత్సాహకం చెల్లించడం, పశువుల దాణాను రాయితీపై అందించడం, తదితరవి అమలు చేస్తే పాడిపరిశ్రమ కోలుకునే అవకాశం ఉంది.

# తనిఖీలు ఏవీ?

చౌటుప్పల్ : మార్కెట్‌లో తూకాల్లో మోసాలు జరుగుతున్నా అరికట్టే వారే కరవయ్యారు. కొందరు వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది. జిల్లా ఆవిర్భావం నుంచి ఇన్‌ఛార్జి అధికారే దిక్కు కావడంతో ఈ శాఖ తనిఖీలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారు. కూరగాయాలు, ఇతర నిత్యావసర సరకుల తూకంలో హెచ్చు తగ్గుల నియంత్రణ, తూకం యంత్రాల లైసెన్స్‌ల రెన్యూవల్‌పై పర్యవేక్షణ కొరవడింది.


17 మండలాలకు ఒక్కరే

జిల్లాకు ఒక జిల్లా తూనికల కొలత అధికారి, ఇద్దరు అసిస్టెంట్‌లు ఒక ఆటెండర్ ఉండాలి. ప్రస్తుతం తూనికల కొలతల అధికారి సంజయ్‌కృష్ణ హైదరాబాద్‌లో ఓ జోన్ బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇద్దరు అసిస్టెంట్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఒక ఆటెండర్ కార్యాలయ విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఒక్కరే జిల్లాలో 17 మండలాల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. గతంలో తనిఖీలు చేసిన కేసుకు సంబంధించి న్యాయస్థానాలకు హాజరు, సమావేశాలతో తనిఖీలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి.

నకిలీల బెడదజిల్లాలో పోలీసుల దాడులతో ఇటీవల పాల కల్తీ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. రసాయనాలతో కల్తీ పాలు తయారు చేస్తున్నారు. టీ పొడులు, కాఫీ, కారంపొడి, పసుపు, ఇతర వంట సామగ్రి కల్తీ ప్యాకెట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, శానిటరీకి సంబంధించిన, నిర్మాణ సామగ్రిపై కంపెనీల వివరాలు లేకుండానే అమ్ముతున్నారు. దుకాణాల్లో ఆయా వస్తువులు తనిఖీలు చేసి సంబంధిత బ్రాండ్ ప్యాకింగ్ సరైనదో గుర్తించాలి. డీలర్ల నుంచి విక్రయ రికార్డుల పరిశీలన, స్టాంపింగ్ విషయాలు గుర్తించి నకిలీలను అరికట్టాలి. మరోవైపు పెట్రోల్ బంకుల్లోనూ మూడు నెలలకొకసారి పరిశీలించాల్సి ఉన్నా ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలులు లేవు.

తనిఖీలు నిర్వహిస్తున్నాంసంజయ్‌కృష్ణ, జిల్లా తూనికలు, కొలతల అధికారిహైదరాబాద్‌తోపాటు జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తూ అన్ని మండలాలలో తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా తూకం హెచ్చు తగ్గులు ఉన్నవాటిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. ఎక్కడైనా నకిలీలు, తూకంలో మోసానికి సంబంధించి ఫిర్యాదులు చేసినట్లుయితే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం.

# రూ.20.07 కోట్లతో జనగామ పురపాలిక అంచనా బడ్జెట్



జనగామ : జనగామ పురపాలిక అంచనా బడ్జెట్ సిద్ధమైంది. ఐదేళ్లుగా ఆదాయ వ్యయాల్లో తరుగుదల నమోదవుతోంది. అదే పరంపర 2023-24 బడ్జెట్‌లో కొనసాగించారు. ఏటేటా ఆర్థికాభివృద్ధి జరగాల్సి ఉండగా అందకు భిన్నంగా ఆర్థిక పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరణ బడ్జెట్, 2023-24 సంవత్సరానికి అంచనా బడ్జెట్ వివరాలు పాలకవర్గ సభ్యులకు అందించారు. పాలవకర్గ ఆమోదం కోసం మంగళవారం కౌన్సిల్ సమావేశం జరగనుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన అంచనా బడ్జెట్‌లో రూ.20.07 కోట్ల ఆదాయం. వ్యయం కూడా అంతే మొత్తం ఉంటుందని అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఉన్న మిగులు రూ.190.36 లక్షలు ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మిగులుగా ఉండనుంది. పురపాలక శాఖ నిర్దేశిత సూచికలను అనుసరించి జమ, ఖర్చుల వివరాలను నమోదు చేశారు. సుమారు 30 పేజీల ఈ ప్రతిలో 1000 గడులలో అవసరమైన సమాచారాన్ని, లెక్కలను పొందుపర్చారు. అకౌంట్స్ విభాగంలో పూర్తి స్థాయి అధికారి లేరు. ఉన్న అధికారి ఓ వారం ఇక్కడ, మరో వారం ఇంకో చోట విధులు నిర్వర్తిస్తున్నారు. 2019 నుంచి ఆదాయ, వ్యయాల నిర్వహణపై ఆడిట్ జరగకపోవడంతో ఇటీవలే చర్యలు ప్రారంభించారు. నిధుల వ్యయంలో ఎన్నో విమర్శలు, ఆరోపణలున్నాయి. నిర్దేశిత విధానంలో అంకెల కూర్పు తప్ప, అనేక విషయాల్లో సందేహాలను నివృత్తి చేసేలా బడ్జెట్ కూర్పు లేదని కౌన్సిల్ సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

ఆదాయవనరులు పెంచుకోవాలి

01.04.2022 నుంచి 31.01.2023వరకు జమ, ఖర్చులతో బడ్జెట్ పత్రం రూపొందించారు. ముఖపత్రంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం వివరాలు, గత సంవత్సరం మిగులు, ఈ సంవత్సర ఆదాయ వ్యయాలు, మిగులుపై స్థూల వివరాలు నమోదు చేశారు. రాబడి గురించిన వివరాల్లో 2021-22 నికర ఆదాయం, 2022-23 జనవరి 31 2023 వరకు వచ్చిన ఆదాయం, 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుందో వివరించడంతో పాటు ఖర్చుల వివరాలను పొందుపర్చారు. 2018-19 నుంచి ఇప్పటి వరకు లెక్కలు పరిశీలిస్తే పురపాలికలకు రావాల్సిన ఆదాయంలో కోతలు పడుతున్నాయి. దీంతో అంచనాలు దారితప్పుతున్నాయి. ఆశాభంగం కలుగుతోందనే భావనతో ఆదాయ, వ్యయాల అంచనాలను తగ్గించి బడ్జెట్ తయారు చేస్తున్నారు. 2019-20లో రూ.38.69, కోట్లు అంచనా బడ్జెట్, గత సంవత్సరం రూ.34.16 కోట్లుండగా, ఈ సంవత్సరం రూ.20.07కోట్లకే పరిమితమయ్యారు. గత సంవత్సరం కంటె రూ.14 కోట్ల మేర కోతలు విధించారు. మున్సిపల్ సొంత ఆదాయ వనరులను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఈ లెక్కలు సూచిస్తున్నాయి.

అంచనాకు భిన్నంగా

2022-23 బడ్జెట్ ప్రకారం పన్నులు, గ్రాంటుల రూపేణా రూ.34.16 కోట్లు వస్తాయని అనుకుంటే జనవరి 31వరకు రూ.11.06 కోట్లు మాత్రమే వచ్చాయి. వ్యయం మాత్రం రూ.13.46కోట్లుగా నమోదైంది. రూ.2కోట్లు ఆదాయం కన్నా వ్యయం ఎక్కువ చూపడం గమనార్హం. మార్చి చివరి వరకు మరో రూ.18.28 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. ఇదెలా సాధ్యమని కౌన్సిల్ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఆస్తి పన్ను రూపేణా జనవరి 31వరకు రూ.3 కోట్లు రాగా, రూ1.48 కోట్లు బకాయిలున్నట్లు చూపారు. కానీ మున్సిపల్ ఆన్‌లైన్ నివేదికకు ఈలెక్కలు భిన్నంగా ఉండటం విమర్శలకు తావిస్తున్నది. ఇంటి అనుమతుల ఆదాయం పురపాలకశాఖ ఖజానాకు నేరుగా చేరుతోంది. మార్కెట్ ఫీజు ఆదాయం ఒక్క రూపాయి రాకపోవడం ఆర్థిక పరిస్థితిని తెలుపుతోంది. మున్సిపల్ మడిగల ఆదాయం రూ.2.11 లక్షలకు పడిపోయింది. మ్యుటేషన్, జనన, మరణ ధృవీకరణ పత్రాల రుసుము ఆన్‌లైన్ ద్వారా నేరుగా ప్రభుత్వానికి వెళ్తోంది. విడివిడిగా మున్సిపల్ బ్యాంకు ఖాతాలు 70కి పైగా ఉండేవి, వీటన్నింటిని రద్దు పర్చగా రూ.3 కోట్ల పైన నిధులు ఒక్కచోట పోగు చేశారని సమాచారం. ఈ వివరాలపై పూర్తి సమాచారం కౌన్సిలర్లకే లేదంటే అతిశయోక్తి కాదు.

# అసంపూర్తి సర్వీసు రోడ్డుతో అవస్థలు

చౌటుప్పల్ : చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయింది. మల్కాపురం నుంచి నందిగామ వరకు జాతీయ రహదారిని నిర్మించిన జీఎంఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ గుత్తేదారు సంస్థ ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. వారు స్థానికంగా 2014లో సర్వీసు రోడ్డును జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించారు. స్థానికులు కొందరు తమ సొంత స్థలం అంటూ అభ్యంతరం తెలపడంతో స్థానికంగా బస్‌స్టేషన్ పక్కన సమాధులు ఉన్న చోట, కళాంజలి దుకాణం ప్రాంతంలో తారు రోడ్డు వేయలేదు. లక్కారంలో అడ్డుగా ఉన్న దర్గా విషయంలో ముతవలి అభ్యంతరం చెప్పడంతో సర్వీసు రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. దీంతో పాటు స్థానికంగా చెరువు అలుగు నుంచి విడుదలయ్యే వరద నీరు పారేందుకు ప్రత్యేకంగా కాలువలు నిర్మించలేదు. దీంతో రెండేళ్ల క్రితం అలుగు నుంచి విడుదలైన వరదనీరు సర్వీసు రోడ్డును ముంచెత్తింది. ఇళ్లు జలమయం అయ్యాయి. చెరువు అలుగు ప్రదేశం నుంచి వలిగొండ చౌరస్తా వరకు సర్వీసు రోడ్డును పురపాలిక ఆధ్వర్యంలో పొక్లెయిన్‌తో తవ్వి వరద నీటిని డ్రైనేజీలోకి మళ్లించాల్సి వచ్చింది. ఆ గోతులు అలాగే ఉన్నాయి. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. పాదచారులు, వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు.

వాహనాలు ఆపినా, వెళ్లినా జరిమానా!




చౌటుప్పల్-లక్కారం మధ్య రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో దర్గా ఎదుటి నుంచి మళ్లీ సర్వీసు రోడ్డులోకి హైవేపై రాంగ్ రూట్‌లో వంద మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దర్గా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు మాటు వేసి రాంగ్‌రూట్‌లో వచ్చావంటూ ఫొటో తీసి జరిమానా చలాన్లను ద్విచక్రవాహనదారుల ఇళ్లకు పంపుతున్నారు. ఇది నిత్యం ఇక్కడ ఎదురయ్యే సమస్య. రెండోది...వివిధ అవసరాల కోసం ఇళ్ల నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు వారి వాహనాలను నిలిపేందుకు పట్టణ కేంద్రంలో పార్కింగ్ స్థలాలను ఎక్కడా కేటాయించలేదు. దీంతో గత్యంతరం లేక సర్వీసు రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాల ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, పార్కింగ్ స్థలాలను కేటాయించినా తమకీ జరిమానాలు తప్పేవని వాహనదారులు లబోదిబోమంటున్నారు.

అనుమతిస్తే నిర్మిస్తాం

శ్రీధర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి, జీఎంఆర్ జాతీయ రహదారి

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్‌లో ఇరువైపులా సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన బాధ్యత మా సంస్థదే. 2014లో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో స్థలం విషయంలో అభ్యంతరం వచ్చింది. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆపేశాం. కోర్టు నుంచి ఆదేశాలు వస్తే అసంపూర్తి సర్వీసు రోడ్డును పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

# నిబంధనలకు పాతర.. నిర్మాణాల జాతర



జనగామ : పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇల్లు నిర్మించుకోవాలన్నా, పాత ఇంటిని కూల్చి కొత్తది నిర్మించుకోవాలన్నా పురపాలక సంఘం అనుమతి తప్పనిసరి.. పట్టణంలో రోజురోజుకు విస్తరిస్తున్న నూతన కాలనీల్లో అనుమతి లేని నిర్మాణాలే అధికం.. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఎక్కువగా సీలింగ్, ప్రభుత్వ భూములే ఉన్నందున చాలా మంది ఇల్లు కట్టుకోవాలంటే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి రాదు. దీంతో చాలా మంది అనుమతి లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో పట్టణ విస్తరణ, రహదారుల ఏర్పాటు, పైపులైన్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణాల వంటి భవిష్యత్తు అవసరాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. గత మార్చి నుంచి ఈ ఫిబ్రవరి 15 వరకు సుమారు 132 ఇళ్లు అనుమతి లేకుండా నిర్మించుకోవడంతో ఇళ్ల యజమానుల నుంచి వంద శాతం అపరాధ రుసుంతో వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇంకా విలీన గ్రామాల్లో చాలా వరకు అనుమతి లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిసింది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందే..

పురపాలిక పరిధిలో ఇంటి నిర్మాణానికి అనుమతి కావాలంటే ఇంటి స్థలం డాక్యుమెంట్లతో పాటు నిర్మాణం ప్రణాళిక తదితర వివరాలతో టీఎస్ బీపాస్ సైట్‌లోకి వెళ్లి నమోదు చేసుకోవాలి. ఇలా చేసుకున్న దరఖాస్తు నేరుగా సంబంధిత అధికారులకు వెళ్తాయి. వాటిని పరిశీలించిన అధికారులు, ధ్రువపత్రాలు సరిగా ఉన్నట్లు తేలితే అనుమతులు ఇస్తారు. అనుమతి నిరాకరిస్తే కారణాలు తెలియపర్చాలి. లేకపోతే 21 రోజుల తర్వాత ఇంటి నిర్మాణ పనులు చేపట్టవచ్చు.. 75 చదరపు గజాల్లో ఇల్లు నిర్మించుకుంటే ఎలాంటి రుసుములు లేకుండా రూ.1కే అనుమతివ్వాలి. ఇంటి నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా చేపట్టాల్సి ఉంటుంది. అయితే కొందరు 75 గజాల్లోనే నిర్మిస్తున్నట్లు అనుమతి పొంది.. 120 గజాల నుంచి 140 గజాల వరకు పెంచి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు పాటించకుండా చేపట్టే నిర్మాణాలను కూల్చివేసే అధికారం కొత్త పురపాలక చట్టంలో పొందుపర్చారు. పాత ఇంటి నిర్మాణాన్ని కూల్చి అంతే కొలతల్లో కొత్త నిర్మాణం చేసుకుంటామన్నా కొత్త నిబంధనల ప్రకారం నిర్మాణం చేపట్టాల్సిందే..

టాస్క్‌ఫోర్స్ జాడేది.?

మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారి పోస్టు కొద్ది సంవత్సరాలుగా ఖాళీగానే ఉంటుంది. కేవలం టీపీఎస్ పర్యవేక్షణలోనే ఇళ్ల నిర్మాణ అనుమతులు కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఇతర శాఖల అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పురపాలక పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి ఇళ్లను పర్యవేక్షించేందుకు, మున్సిపాలిటీ, పోలీసు, రెవెన్యూ, ఫైర్, ఆర్‌అండ్‌బీ, పీఆర్ శాఖల అధికారులతో ప్రత్యేకంగా టాస్క్‌పోర్స్ కమిటీని నియమించారు. వీరి మధ్య సమన్వయం లేకపోవడం, పని ఒత్తిడి కారణంగా పూర్తి స్థాయిలో విధులు చేపట్టలేక పోతున్నారు. కనీసం పర్యవేక్షణ లేదు. ఎక్కడెక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయో తెలిసినా పట్టించుకోవటం లేదన్న విమర్శలున్నాయి. మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగంలో అధికారి, సిబ్బంది లేకపోవడంతో ఇష్టారీతిన నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

చర్యలు తీసుకుంటున్నాం.. అవినాశ్, కమిషనర్

అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను ఉపేక్షించబోం.. చాలా వరకు అనుమతి లేని ఇళ్ల నిర్మాణ పనులను నిలుపుదల చేస్తున్నాం. ఇప్పటికే గుర్తించిన నాలుగు ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ అనుమతితో పాక్షికంగా కూల్చివేశాం. అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మించుకుంటే వంద శాతం అపరాధ రుసుము వసూలు చేస్తున్నాం.

## ఆలోచన అదిరింది.. సౌకర్యంగా నిలిచింది

నీలగిరి : తండ్రి పక్షవాతంతో మంచానికే పరిమితమైన దీనా వస్థ.. కనీస అవసరాలకు కుటుంబ సభ్యులపైనే ఆధారం. ఎన్నోసార్లు మంచంపై నుంచి కిందపడిన ఘటనలు మదిలో మెదలుతూనే ఉన్నాయి. ఆయన పడుతున్న బాధ చూడలేక ఆయన కుమార్తె షేక్ బషీరా అందుకు ప్రత్యామ్నాయాన్ని కనిపెట్టేందుకు తన ఆలోచనకు పదును పెట్టింది. లిఫ్ట్ ఛైర్‌ను తయారు చేసింది. అది విద్యాశాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ఎంపికైంది. బషీరా ఆలోచనతో రూపొందిన లిఫ్టు ఛైర్ ప్రాజెక్టు పేటెంట్ కోసం పాఠశాల ఇన్నోవేషన్ బృందం దరఖాస్తు చేసింది. కాగా, తాజాగా మంచంపై ఉన్న రోగి కోసం పదో తరగతి విద్యార్థిని అయిన బషీరా మరో ప్రాజెక్టు తయారు చేసింది. రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో వీక్షకుల మెప్పు పొందింది. ఒక్క మంచం.. 12 ప్రయోజనాలుబెడ్‌పైన ఉండి అన్ని చూసుకునేలా.. ఆసుపత్రిలో చికిత్స కోసం బెడ్‌పైన ఉన్న వారికి ఉపయోగపడేలా బషీరా ఒక బెడ్ 12 ప్రయోజనాలతో ప్రాజెక్టు తయారు చేసింది. సెలైన్ ఎక్కించేటప్పుడు అది పూర్తికాగానే అలారం మోగేలా ఏర్పాటు చేసింది. సెలైన్ కోసం ప్రత్యేకంగా స్టాండ్ అవసరం లేకుండా మంచానికే దాన్ని అమర్చింది. బెడ్‌ను స్ట్రెచర్‌లా వాడటం, బెడ్‌కు రెండు వైపులా ఉన్న రాడ్లతో బెడ్ షీట్ మార్చేలా, పేషెంటు కూర్చున్నప్పుడు వెనుక భాగంలో ఆసరాగా ఉండేలా, అవసరమైనప్పుడు లైటు, ఫ్యాన్ ఆన్/ఆఫ్ వేసుకునేలా, బయట ఉన్న తమ వారిని పిలవడానికి కాలింగ్‌బెల్, సెల్‌ఫోన్ ఛార్జి చేసుకోవడంతో పాటు భద్రపర్చడానికి ఏర్పాటు, రోగి పక్కకు పడిపోకుండా రెండు వైపులా రక్షణ ఏర్పాట్లు చేశారు. మంచంపై నుంచి తేలికగా దిగడానికి బెడ్‌లోనే మెట్లు అమరి ఉండేలా ఏర్పాట్లు కల్పించారు. ఈ ప్రాజెక్టును గత నెల 23న నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రదర్శించగా వీక్షకుల మన్ననలు పొందింది.

పేటెంట్ పరిశీలనలో లిఫ్టు ఛైర్‌నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నివాసం ఉండే బషీరా తండ్రి ఖయ్యూమ్ పక్షవాతంతో పంచానికే పరిమితం అయ్యారు. ఆయనకు ఏది కావాలన్నా ఎవరో ఒకరు దగ్గరుండి అందించాల్సి వస్తోంది. ఎవరూ లేని సమయంలో ఎత్తులో ఉన్న వస్తువులను తీసుకోవడానికి ప్రయత్నించి కిందపడిపోయేవారు. దాన్ని రోజు చూస్తున్న బషీరాకు గైడ్ టీచర్ పూర్ణిమ చెప్పిన విషయంపై ఆలోచించింది. ఛైర్‌లో కూర్చునే పైకి లేచి వస్తువులు తీసుకునేలా లిఫ్ట్ ఛైర్ చేయాలని గైడ్ టీచర్ ఆమెకు సూచించారు. పాస్కల్ సూత్రం ప్రకారం వాహనాలను శుభ్రం చేయడానికి ఉపయోగించే లిఫ్ట్ విధానం కుర్చీకి అమర్చారు. బ్యాటరీతో నడిచే ఛైర్ లిఫ్టులా పైకి కిందకు వెళ్లేలా మీట ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో 2021 జనవరి 6న నిర్వహించిన ప్రదర్శనలో ఈ లిఫ్టు ఛైర్ ప్రాజెక్టు ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. దీన్ని తిలకించిన పరిశోధకుల సూచనల మేరకు ఇటీవల దీని పేటెంట్ కోసం పాఠశాల ఇన్నోవేషన్ బృందం ఆధ్వర్యంలో దరఖాస్తు చేశారు.

నాన్నబాధ చూడలేక..: షేక్ బషీరా, విద్యార్థిని

నాన్నకు పక్షవాతం వచ్చి మంచానికే పరిమితం అయ్యారు. ఏది కావాలన్నా మేము ఉండాల్సి వచ్చేది. ఎన్నో సార్లు కింద పడిపోయారు. మా ఉపాధ్యాయురాలు పూర్ణిమకు నాన్న సమస్యను వివరించి.. లిఫ్టు ఛైర్ గురించి ఆలోచన చేశాం. రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో మంత్రి కేటీఆర్ చూసి మెచ్చుకున్నారు.




## తెదేపా అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం: చంద్రబాబు

బీసీలపై సీఎం జగన్ కపట ప్రేమ చూపిస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జగన్ నాలుగేళ్ల పాలనలో 26 వేల మందిపై అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్లను 24 శాతం తగ్గించి ద్రోహం చేశారని ఆక్షేపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.




సూర్యుడిపై అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం లక్ష్యం దిశగా విజయవంతంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆదిత్య ఎల్-1 సెల్ఫీ తీసుకుంది. దీంతో పాటు భూమి, చంద్రుడి ఫొటోలను కూడా తీసింది. ఆ చిత్రాలకు సంబంధించిన వీడియోను ఇస్రో ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేసింది. అది వైరల్‌గా మారింది.

# విశాఖ రాజధాని...ప్లాన్ బీతో జగన్ దూకుడు



విశాఖను పాలనా రాజధాని చేయాలని వైసీపీ కలలు కంటోంది. అవి సాకారం అయ్యేసరికి పుణ్యకాలం కాస్తా పూర్తి అవుతోంది. మళ్లీ ఎన్నికలు తరుముకు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తల్లోనే మూడు రాజధానుల బిల్లుని ప్రవేశపెట్టి చట్టం చేసింది కానీ విపక్షాల తీవ్ర వ్యతిరేకత అమరావతి రైతుల ఉద్యమాల మధ్య కోర్టు దాకా వివాదం వెళ్లింది. దాంతో అమరావతి రాజధానికే అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టులో ప్రభుత్వం కేసు వేసింది. అక్కడ విచారణ సాగుతోంది. అయితే ఎన్నికలలోగా తీర్పు వస్తుందా రాదా అన్నది ఎవరికీ తెలియదు. దాంతో ప్లాన్ బీని వైసీపీ అమలు చేయడానికి రెడీ అవుతోంది. విశాఖలో ముఖ్యమంత్రి జగన్ మకాం ఈ విజయదశమి నుంచి మారుస్తారు అని అంటున్నారు. ఆ రోజున విశాఖలో తన కొత్త ఇంట్లో నుంచి జగన్ పాలనాపరమైన యాక్టివిటీని స్టార్ట్ చేస్తారు అని అంటున్నారు. రుషికొండ వద్ద కొత్తగా నిర్మిస్తున్న భవనాలలో జగన్ నివాసం ఉంటారు. ఆయన విశాఖ ఎంపీ భవనంలో క్యాంప్ ఆఫీసుని ఏర్పాటు చేసుకుంటారు అని అంటున్నారు. వారంలో మూడు రోజులు జగన్ విశాఖలో ఉంటూ పాలన సాగిస్తారు అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. సోమవారం నుంచి బుధవారం వరకూ జగన్ విశాఖలో ఉంటారని, గురువారం నుంచి శనివారం వరకూ తాడేపల్లిలోని క్యాంప్ ఆఫీసు నుంచి పాలన చేస్తారు అని అంటున్నారు. అలా రెండు చోట్లా రాజధానులను జగన్ ఉనికిలో ఉంచబోతున్నారు. మూడవ రాజధానిగా కర్నూల్ లో ఎన్నికలలోగా న్యాయ శాఖ కార్యాలయాలు కొన్ని అయినా షిఫ్ట్ చేయడం ద్వారా వైసీపీ ప్రభుత్వం అనుకుంటున్న మూడు రాజధానులను మరో విధంగా సాకారం చేయడానికి వైసీపీ ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తోంది అని అంటున్నారు. ఇక విశాఖలో పాలనా రాజధాని అంటే దానికి అనుగుణంగానే అడుగులు వేగంగా పడుతున్నాయని అంటున్నారు. విశాఖ పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ హోదాను ఒక్కసారిగా పెంచేశారు. ఈ మేరకు హోం శాఖ నుంచి తాజాగా ఉత్తర్వులు వచ్చాయి. ఇప్పటి దాకా ఐజీ ర్యాంక్ హోదాలో ఉన్న విశాఖ కమిషనరేట్ ని అడిషనల్ డీజీ హోదాకు అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ పరిణామంతో విశాఖకు రాజధాని కళ కట్టిందని అంటున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అమరావతి రాజధానిగా చేశారు. ఆ టైం లో విజయవాడ పోలీస్ కమిషనరేట్ ని అడిషనల్ డీజీ హోదాకు పెంచేశారు. ఇపుడు జగన్ కూడా అదే చేస్తున్నారు అని అంటున్నారు. ఇప్పటికే విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిని స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగంలోకి తీసుకుని వచ్చారు. ముఖ్యమంత్రి ఉన్న సిటీ అంటే పోలీసులకు లా అండ్ ఆర్డర్ కత్తి మీద సాముగా ఉంటుంది. దాంతో పవర్స్ ని పరిధిని పెంచుతూ విశాఖ పోలీస్ కమిషనరేట్ స్టాటస్ ని పెంచారు అని అంటున్నారు జగన్ విశాఖ నుంచి పాలన చేయడం ఖాయమని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయని అంటున్నారు.




తిరుమల: తిరుమలలో మరో చిరుత చిక్కింది. అలిపిరి నడకమార్గంలో నరసింహస్వామి ఆలయం- 7వ మైలు మధ్య ప్రాంతంలో బోనులో చిక్కినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. దీనితో కలిపి రెండు నెలల కాలంలో మొత్తం ఐదు చిరుతలను అధికారులు పట్టుకున్నారు. నాలుగు రోజుల క్రితమే ఈ చిరుత కెమెరా కంట పడింది. అప్పటినుంచి అధికారులు దాన్ని బంధించేందుకు చర్యలు చేపట్టారు. ఇటీవల అలిపిరి నడకమార్గంలో చిరుత దాడి చేయడంతో నెల్లూరు జిల్లాకు చెందిన ఆరేళ్ల బాలిక మృతిచెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుమల గిరుల్లో పలు ప్రాంతాల్లో బోనులు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.



## తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఇస్కాన్ ఆలయాలు సర్వాంగసుందరంగా ముస్తాబయ్యా యి. భారీ సంఖ్యలో భక్తులు ఆలయాలకు వచ్చి పూజలు నిర్వహిస్తు న్నారు. కృష్ణుడి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు తిరుపతి ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. శ్రీకృష్ణుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. తెల్లవారు జామున నుంచే ఇస్కాన్ మందిరానికి భక్తులు తరలి వస్తున్నారు.




క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు.. కార్డు లేకున్నా ఏటీఎం నుంచి డబ్బులు!దేశంలోని ఏటీఎంల్లో త్వరలోనే కార్డుల గొడవ వదిలిపోయే అవకాశం ఉంది. కార్డు లేకుండానే కేవలం ఫోన్ ద్వారా సొమ్మును విత్‌డ్రా చేసుకొనే రోజులొచ్చేస్తున్నాయి. ఈ దిశగా ముంబయిలో తొలి అడుగు పడింది. జపాన్‌కు చెందిన హిటాచీ పేమెంట్ సర్వీసెస్ దేశంలో తొలి యూపీఐ-ఏటీఎంను ప్రవేశపెట్టింది. 'హిటాచీ మనీస్పాట్ ఏటీఎం' పేరిట దీనిని ఏర్పాటు చేసింది. సెప్టెంబరు 5న ముంబయిలో జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023'లో దీన్ని ఆవిష్కరించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%)తో కలిసి దీన్ని రూపొందించినట్లు తెలిపింది. క్రమంగా వీటిని ఇతర ప్రాంతాలకూ విస్తరించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఇకపై ఫోన్‌లోని యూపీఐ యాప్‌ల సాయంతోనే ఏటీఎంలలో డబ్బులు తీసుకోవచ్చన్నమాట. 'యూపీఐ- ఏటీఎం %ఖూ×=ూూవీ%ను ఉపయోగించడం చాలా తేలిక. పైగా సురక్షితమైంది కూడా' అని హిటాచీ పేమెంట్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ సుమిల్ వికంసే తెలిపారు. ఈ ఏటీఎం నుంచి డబ్బు ఎలా ఉపసంహరించుకోవచ్చో చూద్దాం..
ఏటీఎంలో తెరపై 'యూపీఐ కార్డ్‌లెస్ క్యాష్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. మీరు విత్‌డ్రా చేసుకోవాలనుకుంటున్న మొత్తాన్ని ఎంచుకోవాలి. తెరపై వెంటనే మీకు ఒక క్యూఆర్ కోడ్ కనిపిస్తుంది. ఫోన్‌లో ఉన్న యూపీఐ ఆధారిత యాప్‌తో దాన్ని స్కాన్ చేయాలి. మీ లావాదేవీని ధ్రువీకరిస్తూ యూపీఐ పిన్‌ను యాప్‌లో ఎంటర్ చేయాలి. ధ్రువీకరణ పూర్తయిన వెంటనే ఏటీఎం మెషీన్ నుంచి క్యాష్ బయటకు వచ్చేస్తుంది. మీ లావాదేవీ విజయవంతమైనట్లు యాప్‌లోనూ సందేశం వస్తుంది. కార్డ్‌లెస్ విత్‌డ్రా ఇప్పటికే ఉంది కదా? ఇప్పటికే కొన్ని బ్యాంకులు కార్డు లేకుండా డబ్బులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటును కొన్ని ఏటీఎంలలో కల్పిస్తున్నాయి. యూపీఐ- ఏటీఎం సైతం ఇలా కార్డు లేకుండానే డబ్బులు తీసుకునేందుకు ఒక మార్గం. అయితే, సాధారణ కార్డ్‌లెస్ ట్రాన్సాక్షన్‌లో అయితే, మొబైల్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడం ద్వారా లావాదేవీని ధ్రువపర్చాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొన్ని సందర్భాల్లో మోసాలు జరిగేందుకు ఆస్కారం ఉంది. కానీ, యూపీఐ ఏటీఎం అలా కాదు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి స్వయంగా మీరు మీ పిన్ నెంబర్‌ను ఎంటర్ చేస్తేనే డబ్బులు బయటకు వస్తాయి. ఫోన్‌లో యూపీఐ యాప్ ఉన్న ఎవరైనా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. హిటాచీ మనీస్పాట్ ఏటీఎం ఒక వైట్ లేబుల్ ఏటీఎం. అంటే దీన్ని బ్యాంకింగేతర సంస్థలు నిర్వహిస్తాయి.ా భద్రతను సంప్రదాయ ఏటీఎంలలో సజావుగా ఏకీకృతం చేయడం.. బ్యాంకింగ్ సేవల్లో మరో మైలురాయిని సూచిస్తుంది. ఫిజికల్ కార్డ్ అవసరం లేకుండానే దేశంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం నగదును పొందేలా ఈ వినూత్న విధానాన్ని తీసుకొచ్చాం" అని ఎన్‌పీసీఐ తెలిపింది. దేశంలో యూపీఐ ఆధారిత లావాదేవీలు గత కొన్నేళ్లుగా భారీగా పుంజుకుంటున్నాయి. డిజిటల్ చెల్లింపుల్లో సగానికి పైగా వాటా వీటిదే. ఒకరకంగా చెప్పాలంటే ఈ యూపీఐ వ్యవస్థ మొత్తం చెల్లింపుల విధానాన్నే సమూలంగా మార్చేసింది. ఈ ప్రయాణంలో ఇప్పుడు మరో ముందడుగు పడింది.

# చంద్రబాబు పాదయాత్ర రికార్డును బ్రేక్ చేసిన నారా లోకేష్




అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు పాదయాత్ర రికార్డును టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధిగమించారు. 2012లో 208 రోజుల్లో 2,817 కిలోమీటర్ల దూరం పాదయాత్రను చంద్రబాబు పూర్తి చేయగా లోకేష్ 206 రోజుల్లో 2,817 కి.మీ లక్ష్యం చేరుకుంది. మరో 90 రోజుల్లో 4000 కిలోమీటర్ల లక్ష్యానికి యువగళం పాదయాత్రం చేరుకోనుంది. ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో లోకేష్ పాదయాత్ర కొనసాగుతోంది. జోరు వానలోనూ వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి ్షయన పాదయాత్రలో పాల్గొంటున్నారు.

యువనేతకు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులు పడుతూ మహిళల నీరాజనాలు పలుకుతున్నారు. జోరు వానలోనూ ఆగకుండా నారా లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారు.




వాషింగ్టన్: జీ-20 సదస్సు నిమిత్తం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత పర్యటన ఖాయమేనని అగ్రరాజ్య అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రకటించింది. అయితే ఈ పర్యటన వేళ ఆయన కొవిడ్ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తారని, మాస్క్‌లో కన్పిస్తారని తెలిపింది. మరోవైపు, బైడెన్‌కు మంగళవారం కూడా కొవిడ్ పరీక్షలు నిర్వహించగా.. నెగెటివ్‌గానే నిర్ధారణ అయినట్లు తెలిపింది. జో బైడెన్ సతీమణి, అమెరికా ప్రథమ మహిళ జిల్ బైడెన్ కొవిడ్ బారిన పడిన విషయం తెలిసిందే. దీంతో ఆయన భారత్‌కు రావడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సోమవారం బైడెన్ కొవిడ్ పరీక్షలు చేయించుకోగా వైరస్ నెగెటివ్‌గా తేలింది. మంగళవారం మరోసారి టెస్టులు చేయగా.. మళ్లీ నెగెటివ్‌గానే నిర్ధారణ అయ్యింది. దీంతో బైడెన్ పర్యటనలో ఎలాంటి మార్పు ఉండబోదని శ్వేతసౌధం తాజాగా వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో జరిగే జీ-20 సదస్సుకు బైడెన్ హాజరవుతారని మరోసారి స్పష్టం చేసింది. దిల్లీ పర్యటన ముగించుకుని అక్కడి నుంచి వియత్నాం వెళ్తారని పేర్కొంది. అయితే, ఈ పర్యటనల్లో ఆయన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) నిర్దేశించిన కొవిడ్-19 మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తారని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటారని వైట్‌హౌస్ వెల్లడించింది. "అధ్యక్షుడి ఆరోగ్యాన్ని నిరంతం వైద్యులు పర్యవేక్షిస్తారు. ప్రస్తుతం ఆయనకు ఎలాంటి వైరస్ లక్షణాలు లేవు. భారత్‌కు బయల్దేరే ముందు బైడెన్, ఆయనతో పాటు వెళ్లే ప్రతినిధుల బృందానికి మరోసారి కొవిడ్ పరీక్షలు చేయనున్నారు. పర్యటన సమయంలోనూ ఆయన అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఎల్లప్పుడూ మాస్క్ ధరిస్తారు" అని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ మీడియాకు తెలిపారు.

బైడెన్ దిల్లీకి రానున్నారు. 8వ తేదీన భారత ప్రధాని నరేంద్రమోదీతో ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొననున్నారు. 9, 10 తేదీల్లో జరిగే జీ-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా వియత్నాం వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇక, జీ-20 సదస్సుకు బైడెన్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జర్మనీ ఛాన్సరల్ ఒలాఫ్ షోల్జ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా తదితరులు హాజరుకానున్నారు. సెప్టెంబరు 10వ తేదీన జీ-20 అధ్యక్ష బాధ్యతలను ప్రధాని మోదీ.. బ్రెజిల్ అధ్యక్షుడికి అప్పగించనున్నారు.

# విజయ్ మల్యాలా బాబు విదేశాలకు పారిపోయే అవకాశం ఉంది : మంత్రి రోజా



విజయవాడ: విజయ్ మల్యాలా చంద్రబాబు విదేశాలకు పారిపోయే అవకాశం ఉం దని మంత్రి ఆర్కే ర్జో అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్ట్ అయితే రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకుంటారని, ఆయన జైలుకి వెళ్లడం ఖాయమని మంత్రి రోజా అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు జైలుకెళ్లితే ఎన్టీఆర్ ఆత్మ సంతోషిస్తుందన్నారు. రూ.118 కోట్ల ముడుపుల కేసులో విచారణ ఎదుర్కోనే దమ్ముందా లేదా..?. విచారణ ఎదుర్కొం టాడా లేక బాలకృష్ణలా మెంటల్ సర్టిఫికెట్ తెచుకుంటాడా..? అంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్‌లను జైలులో పెడితేనే ప్రజలకు మేలు. బాబు అడ్డంగా దొరికిపోయినప్పుడు సింపతి డ్రామాలు ఆడటం అలవాటు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయి రాష్ట్రానికి పారిపోయి వచ్చాడు. చంద్రబాబు మీద అలిపిరిలో బాంబు పేలినప్పుడే ఆయనకి సింపతి రాలేదు. బాబు అంటే ప్రజల్లో అంత వ్యతిరేకత ఉంది." అని మంత్రి పేర్కొన్నారు. "2019లో ఎన్నికల ముందు మోదీ నన్ను అరెస్ట్ చేస్తారని సింపతి డ్రామా ఆడింది చంద్రబాబు కాదా?. చంద్రబాబుని కచ్చితంగా అరెస్ట్ చేయాలి. బాబుని ముడుపుల కేసులో సీబీఐ, ఈడీ విచారించాలి" అని మంత్రి రోజా డిమాండ్ చేశారు.

## లెగ్స్ అందాలతో రెచ్చగొడుతున్న హీరోయిన్ సిస్టర్

బాలీవుడ్ లో ముద్దుగుమ్మలు ఎలాంటి హద్దులు పెట్టుకోకుండా రెచ్చిపోతూ ఉంటారు. సినిమాలలోనే కాకుండా బయట కూడా హాట్ హాట్ డ్రెస్సులు వేస్తూ కుర్రాళ్ళని రెచ్చగొడుతూ ఉంటారు. స్టార్ హీరోయిన్స్ కాస్తా కాస్ట్యూమ్స్ విషయంలో పద్ధతిగా ఉన్నా ఈ జెనరేషన్ హీరోయిన్స్ మాత్రం తమ అందంతో ఎలా ఆదాయాన్ని సంపాదించవచ్చు అని చూస్తున్నారు. ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు. దీంతో ప్రైవేట్ ఫోటోలని కూడా తమ ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేస్తూ విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. సినిమాలు చేసినవి ఒకటి అర అయినా కూడా చాలా మంది భామలకి సోషల్ మీడియాలో ఎక్కువ పాపులారిటీ ఉంటుంది. దానికి కారణం రెగ్యులర్ తో హాట్ ఫోటోలతో ఇన్స్టాగ్రామ్ లో వారు యాక్టివ్ గా ఉండటమే. అలా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మరో బాలీవుడ్ అందం అయిషా శర్మ. ఈ అమ్మడు సత్యమేవ జయతే అనే సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అంతకు ముందు



ఆయుష్మాన్ ఖురానాతో ఒక ఆల్బమ్ సాంగ్ చేసింది. ఈ బ్యూటీ అక్క టాలీవుడ్ లో రామ్ చరణ్ మొదటి సినిమా చిరుతలో నటించిన నేహా శర్మ. ఈ అమ్మడు కూడా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దీంతో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అక్క దారిలోనే ఆయిషా శర్మ కూడా సోషల్ మీడియాలో అందాల ఫోటోలతో రెచ్చిపోతుంది. తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ టాప్ తో గోడ మీద కూర్చొని థైస్ చూపిస్తుంది. అలాగే ఎద అందాలు కనిపించే విధంగా సెల్ఫీ ఫోజులు ఇస్తుంది.

ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలని చూసిన వారు అందాల ప్రదర్శనలో ఆయిషా అక్కని మించిపోయేలా ఉందని కామెంట్స్ చేయడం విశేషం. మరికొంత మంది చాలా హాట్ గా ఉన్నావ్ అంటూ కాంప్లిమెంట్ ఇస్తున్నారు. ఏది ఏమైనా ఒక్క సినిమాతోనే ఏకంగా బాలీవుడ్ లో ఈ అమ్మడు తన ఫోటోలతో ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ కి విందుభోజనం పెడుతూ విశేషమైన గుర్తింపుని సొంతం చేసుకుంది అని చెప్పాలి.

## జాన్వీ కోలీవుడ్ ఎంట్రీ.. బోనీ సమాధానం ఇది!

అతిలోక సుందరి శ్రీదేవి తెలుగు తమిళ హిందీ భాషల్లో ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకుని లేడీ సూపర్ స్టార్ గా పేరు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఆమె నట వారసురాలిగా జాన్వీ కపూర్ బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ప్రవేశించింది. మరాఠీ మూవీ 'సైరత్' ఆధారంగా తెరకెక్కిన 'ధడక్'తో హీరోయిన్ గా తెరంగేట్రం చేయడం తెలిసిందే. జీ స్టూడియోస్ తో కలిసి కరణ్ జోహార్ ఈ మూవీని నిర్మించాడు. ఆ తరువాత పలు సినిమాల్లో నటించిన జాన్వీ కపూర్ శ్రీదేవి వారసత్వాన్ని తన చరిష్మాని పునికి పుచ్చుకున్నా ఆ స్థాయిలో మాత్రం రాణించలేకపోతోంది. ప్రస్తుతం భవల్ మిస్టర్ అండ్ మిస్సెస్ ప్లస్ వంటి మూవీస్ లలో నటిస్తున్న జాన్వీ కపూర్ దక్షిణాదిలో తన తల్లి శ్రీదేవి క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని హీరోయిన్ గా ఇక్కడి సినిమాల్లో రాణించాలని చాల కాలంగా కోరుకుంటోంది. మన స్టార్ డైరెక్టర్లు స్టార్ప్రొడ్యూసర్స్ కూడా జాన్వీని దక్షిణాది సినిమాల్లో నటింపజేయాలని




గత కొంత కాలంగా విశ్వ ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. కొంత మంది జాన్వీ కోసం ప్రయత్నించి భంగపాటుకు గురైన సందర్భాలు కూడా వున్నాయి. విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీ కోసం జాన్వీని పూరి అనుకున్నారట. తనని సంప్రదించి కరణ్ జోహార్ ద్వారా ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకురావాలని విశ్వప్రయత్నాలు చేశారు. కానీ అవేవీ ఫలించలేదు. డేట్స్ సమస్య కారణంగా తాను 'లైగర్'లో నటించలేనని జాన్వీ చెప్పినట్టుగా వార్తలు వినిపించాయి. ఇక కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించనున్న 30వ ప్రాజెక్ట్ కోసం జాన్వీ పేరు ప్రముఖంగా వినిపించడం మొదలు పెట్టింది. ఈ ప్రచారంపై జాన్వీ కపూర్ కానీ ఆమె తండ్రి బోనీ కపూర్ కానీ స్పందించకపోవడంతో ఇది కూడా వట్టి ప్రచారమని అంతా భావిస్తున్నారు. ఇదిలా వుంటే తాజాగా జాన్వీ కపూర్ కోలీవుడ్ లోకి అరంగేట్రం చేయబోతోందని లింగుస్వామి డైరెక్ట్ చేసిన 'అవారా' మూవీకిది సీక్వెల్ అని అయితే ఇందులో కార్తి తమన్నా కాకుండా ఆర్య జాన్వీ కపూర్ నటించనున్నారంటూ ఓ కొత్త వార్త నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై తాజాగా జాన్వీ కపూర్ తండ్రి నిర్మాత బోనీ కపూర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రియమైన మీడియా మిత్రులకు ఈ సందర్భంగా తెలియజేయునది ఏమనగా జాన్వీ కపూర్ ప్రస్తుతం ఎలాంటి తమిళ సినిమాని అంగీకరించలేదు. దయచేసి ఇలాంటి ఫాల్స్ రూమర్స్ ని ప్రచారం చేయకండి' అంటూ జాన్వీ తమిళ ఎంట్రీపై బోనీ కపూర్ క్లారిటీ ఇచ్చారు. కానీ ఎన్టీఆర్ 30లో జాన్వీ కపూర్ అనే వార్తలని మాత్రం కండించకపోవడం గమనార్హం.




## ట్రోల్స్ కు గురవుతున్న సూపర్ హిట్ సీక్వెల్..!



2005 లో వచ్చిన సూపర్ స్టార్ రజినికాంత్ చంద్రముఖి సినిమా సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. పి.వాసు డైరెక్షన్లో తెరకెక్కిన ఆ సినిమా 1993లో వచ్చిన మలయాళ మూవీ మనుచిత్ర తలు సినిమాకు రీమేక్ గా వచ్చింది. చంద్రముఖిగా జ్యోతిక నటన ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో నయనతార కూడా నటించింది. తమిళంలోనే కాదు తెలుగులో కూడా చంద్రముఖి సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇక ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ గా చంద్రముఖి 2 ని సిద్ధం చేస్తున్నారు. పి.వాసు డైరెక్షన్లో తెరకెక్కిన చంద్రముఖి 2 సినిమాలో రాఘవ లారెన్స్ కథానాయకుడిగా నటిస్తుండగా చంద్రముఖి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటిస్తుంది. రీసెంట్ గా చంద్రముఖి 2 ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ ట్రోలర్స్ కి మంచి స్టఫ్ గా మారింది. చంద్రముఖి వచ్చిన టైం లో ఈ జోనర్ సినిమాలు చాలా తక్కువ. అందుకే అంతగా ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. అయితే ఇప్పుడు హారర్ థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా వస్తున్నాయి కాబట్టి వాటి రేంజ్ దాటి చంద్రముఖి 2 ఉండాలి. చంద్రముఖి 2 ట్రైలర్ చూస్తే ఆల్రెడీ చంద్రముఖి సినిమానే మళ్లీ తీసినట్టు ఉంది. అదీగాక రజిని ప్లేస్ లో వెట్టయ్యగా లారెన్స్ లుక్స్ కూడా అంతగా మెప్పించలేదు. చంద్రముఖిగా కంగనా కూడా సూట్ కాలేదని కామెంట్స్ వస్తున్నాయి. రావు రమేష్ మిగతా ట్రైలర్ లోని పాత్రల గురించి విపరీతమైన ట్రోల్స్ చేస్తున్నారు. మరి ఈ ట్రోల్స్ కి సినిమా సమాధానం చెబుతుందా లేదా అన్నది చూడాలి. చంద్రముఖి తర్వాత ఆ సినిమా సీక్వెల్ గా నాగవల్లి అని వెంకటేష్ ఒక ప్రయత్నం చేశారు. ఆ సినిమాను కూడా పి.వాసు డైరెక్ట్ చేశారు. కానీ ఆ సినిమా అంతగా ప్రేక్షకాదరణ పొందలేదు. చంద్రముఖి 2 ఆడియన్స్ అంచనాలను అందుకుంటుందా ఎవర్ గ్రీన్ చంద్రముఖి రికార్డులను క్రియేట్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. కాంచన సీరీస్ లతో ఆడియన్స్ ని థ్రిల్ చేస్తూ వస్తున్న లారెన్స్ చంద్రముఖి సీక్వెల్ ఓకే చేయడం సూపర్ స్టార్ ఫ్యాన్స్ నుంచి కొంత ఇబ్బంది వస్తుందని తెలిసినా సరే రజిని పర్మిషన్ తో ఈ సినిమా చేశారని తెలుస్తుంది. చంద్రముఖి రేంజ్ లో చంద్రముఖి 2 ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తుందా లేదా అన్నది సెప్టెంబర్ 19న రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.

## ఈషా రెబ్బ మైండ్ బ్లోయింగ్ గ్లామర్ డోస్





లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో కెరియర్ ప్రారంభించి తర్వాత అంతకుముందు ఆ తర్వాత సినిమాతో సోలో హీరోయిన్ గా సక్సెస్ కొట్టిన ముద్దుగుమ్మ ఈషా రెబ్బ. ఈ తెలుగు పిల్ల 2012లో నటిగా కెరియర్ ప్రస్థానం మొదలుపెట్టింది తర్వాత అడపాదడపా అవకాశాలు సొంతం చేసుకుంటుంది. కెరియర్ లో ఇప్పటివరకు చేసిన సినిమాలు తక్కువ అయినా కూడా నటిగా మాత్రం ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. తెలుగు అమ్మాయి అని ట్యాగ్ కారణంగా ఈషా రెబ్బ టాలీవుడ్లో స్టార్ హీరోయిన్ అయ్యే అవకాశాలు కోల్పోయింది అని చెప్పాలి. నార్త్ ఇండియన్ భామలకు ఏమాత్రం తీసుకొని అందంతో ఉన్న ఈ అమ్మడుని తెలుగు దర్శకులు అనుకున్న స్థాయిలో గుర్తించలేదు. అందుకే స్టార్ హీరోల చిత్రాలలో ఈషారెబ్బకి హీరోయిన్ గా అవకాశాలు రాలేదు అని చెప్పాలి. అయినా కూడా ఏ మాత్రం నిరాశ చెందకుండా వచ్చిన ప్రతి అవకాశం వినియోగించుకుంటూ నటిగా మరింత ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. మరో వైపు తన గ్లామర్ తో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి ఈషారెబ్బా అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తూనే ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా ఎప్పటికప్పుడు ఇంస్టాగ్రామ్ లో తన హాట్ ఫోటోలను షేర్ చేస్తూ హీట్ పెంచే ప్రయత్నం చేస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాకు దూరమైన ఈషా రెబ్బకి తమిళ మలయాళీలో అవకాశాలు బాగానే వస్తున్నాయి. ఇప్పటికీ మలయాళీ ఇండస్ట్రీలో కూడా అడుగుపెట్టింది. ఈ సినిమాతో ఈషా గత ఏడాది హిట్టు కూడా కొట్టినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా మీ అమ్మడు ఎల్లో కలర్ స్కర్ట్ లో థైస్ అందాలను చూపిస్తూ మెస్మ్రైజ్ చేస్తుంది. ఈ ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ లో షేర్ చేసుకోగా అవికాస్త వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో ఈషాకి ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. ఈ స్థాయిలో అందాలు చూపించిన కూడా దర్శకులు ఈమె టాలెంట్ ని గుర్తించకపోవడం కాస్త విచారకరమని చెప్పాలి. అయితే ఇప్పటికే డిజిటల్ ఎంట్రీ కూడా ఇచ్చిన ఈషా రెబ్బ అక్కడ తనని ప్రూవ్ చేసుకోవడానికి రెడీ అవుతుంది. వెబ్ సిరీస్ లలో నటించి సత్తా చాటాలని ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మరి డిజిటల్ ఎంట్రీలో ఈమె తన ప్రస్థానం ఇప్పటికే మొదలు పెట్టిన నేపథ్యంలో ఏ విధంగా దూసుకెళ్తుంది అనేది చూడాలి.

## అనసూయ కళ్లలో అయస్కాంత మెరుపులు

పోటీ ఎంత ఉన్నా టాలీవుడ్ లో టాప్ యాంకర్ గా హవా సాగిస్తోంది అనసూయ. మరోవైపు వెండితెరపై సహాయనటిగా భారీ క్రేజ్ ను సంపాదించుకుంది. పుష్ప చిత్రంలో అద్భుత నటనతో ఆకట్టుకున్న అనసూయ పుష్ప 2 లో మరింత ఆసక్తికర సన్నివేశాలతో ఆకట్టుకుంటుందని గుసగుస వినిపిస్తోంది. జబర్దస్త్ యాంకర్ గా అనసూయ భరద్వాజ్ పాపులారిటీ గురించి చెప్పాల్సిన పని లేదు. దశాబ్దం పైగానే టెలివిజన్ వ్యాఖ్యాతగా నటిగా రాణించిన అనసూయ భరద్వాజ్ అనేక కామెడీ షోలతో అసాధారణ పాపులారిటీ దక్కించుకుంది. క్షణం- రంగస్థలం- పుష్ప: ది రైజ్ వంటి చిత్రాలలో అత్యుత్తమ నటనతో ఆకట్టుకుంది. సోషల్ మీడియాల్లో లక్షలాదిగా ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలపై తన వృత్తిగత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తుంటారు. ఇటీవల అనసూయ సకుటుంబ సమేతంగా జరుపుకున్న సంక్రాంతి వేడుకల నుండి కొన్ని ఫోటోలు వైరల్ అయ్యాయి. తాజాగా మరో కొత్త ఫోటోషూట్ తో అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈసారి నీలి రంగు చీరలో బ్యాక్ లెస్ లుక్ తో కట్టిపడేసిన అనసూయ క్లోజప్ షాట్ లో సరికొత్త ముఖాభినయంతో ఆకట్టుకుంది. ఆ కళ్లలో ప్రత్యేక మెరుపులు మరింత ఆకర్షణీయంగా కనిపించాయి. అయితే ఆకస్మికంగా ఆ కళ్లలో ఈ కొత్త మెరుపులు ఎలా పుట్టుకొచ్చాయి? అనసూయ కళ్లలో అయస్కాంత మెరుపులు



కనిపిస్తున్నాయి.. ఇంతలోనే ఆ స్పెషల్ అట్రాక్షన్ ఎలా పాజిబుల్? అంటూ ఆరాలు తీయడం మొదలైంది. అయితే కొందరు అభిమానులు దీనిని వెంటనే డీకోడ్ చేశారు. ఇదంతా లెన్స్ మాయాజాలం. కళ్లకు పవర్ లెస్ లెన్స్ ను ఉపయోగించడం ఈరోజుల్లో చాలా సులువు. ఖర్చు కూడా ఏమంత కాస్ట్ లీ కాదు. నెలకు రూ.250 పెడితే చాలు ఐలెన్స్ నచ్చిన రంగుల్లో అందుబాటులో ఉన్నాయి. మరి కాస్త ప్రీమియంకి వెళితే రూ.800-1000 లోపు ఖరీదుతో లెన్స్ ని కొనుగోలు చేయొచ్చు. ఏదేమైనా స్టార్ గా వెలుగులు విరజిమ్మాలంటే ఆర్టిస్టులు ఎప్పటికప్పుడు క్రియేటివ్ గా తమను తాము ఆవిష్కరించుకోవాల్సి ఉంటుంది. ప్రతిసారీ నిత్యనూతనంగా వైవిధ్యమైన ఫోటో షూట్లతో అలరించాలి. అనసూయ ప్రయత్నం అందుకు అతీతమైనది కాదు. సహాయనటిగా అనసూయ కెరీర్ మ్యాటర్ పరిశీలిస్తే.. అల్లు అర్జున్ 'పుష్ప: ది రైజ్'లో అనసూయ పాత్రకు గొప్ప ప్రశంసలు లభించాయి. కనిపించింది కొద్ది సేపే అయినా బ్లేడ్ బాబ్జీకి అక్కగా అదరగొట్టింది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న పుష్ప 2: ది రూల్ (సీక్వెల్)లో తన పాత్ర పరిధి మరింత విస్తృతంగా ఉంటుందని గుసగుస వినిపిస్తోంది. కృష్ణ వంశీ తెరకెక్కిస్తున్న 'రంగ మార్తాండ' లోను అనసూయ కీలక పాత్రను పోషిస్తోంది. ఈ చిత్రాన్ని అభిషేక్ జావ్కర్- మధు కలిపు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రంగమార్తాండకు ప్రకాష్ రాజ్ - రమ్యకృష్ణ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా ఇళయరాజా సంగీతం అందించారు. రంగ మార్తాండ అనేది నానా పటేకర్ నటించిన మరాఠీ క్లాసిక్ 'నటసామ్రాట్' కి అధికారిక రీమేక్.

## సొగసుల సాగరకన్యలా రకుల్ ప్రీత్ సింగ్

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న పంజాబీ ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు ఐదేళ్ళలో తెలుగులో స్టార్ హీరోలు అందరితో ఆడిపాడింది. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ఓ వైపు గ్లామర్ తో మరో వైపు పెర్ఫార్మెన్స్ తో తెలుగు ప్రేక్షకులకి భాగ చేరువ అయ్యింది. సౌత్ లో ఉన్నంత కాలం టాలీవుడ్ లోకి ఈ బ్యూటీ ఎక్కువ సినిమాలు చేసింది. ఇక హిందీలో అవకాశాలు పెరగడంతో మకాం అక్కడికి మార్చింది. తెలుగులో ఈ బ్యూటీ చేతిలో సినిమాలు అయితే లేవు.కాని తమిళంలో రెండు బిగ్ ప్రాజెక్ట్స్ లో భాగం



అయ్యింది. ఇక హిందీలో మీడియం రేంజ్ హీరోలకి జోడీగా నటిస్తూ వస్తుంది. రకుల్ బాలీవుడ్ కి చెందిన ఓ నిర్మాతతో డేట్ లో ఉంది. అతని ప్రొడక్షన్ నుంచి వస్తున్న సినిమాలలో ఈమెని హీరోయిన్ గా ఖరారు చేయడంతో అవకాశాలు భాగానే అందుకుంటుంది. ఇదిలా ఉంటే సౌత్ కి సినిమాల ద్వారా రకుల్ ప్రీత్ సింగ్ అందుబాటులో లేకపోయిన కూడా సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ ని పలకరిస్తూనే ఉంటుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు ఆరెంజ్ కలర్ ఫుల్ టాప్ తో ఎద అందాలు కనిపించే విధంగా హాట్ ఫోటోలని ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసింది.

ఈ ఫోటోలు క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ ఫోటోలకి ఎలాంటి క్యాప్షన్ పెట్టాలో తనకి అ ర్థం కావడం లేదు అంటూ క్వశ్చన్ మార్క్ ని రకుల్ ప్రీత్ సింగ్ పె ట్టింది. దీంతో ఆమె ఫ్యాన్స్ అందరూ ఫోటోలకి వారికి నచ్చినట్లు క్యాప్షన్ ఇస్తున్నారు. ఇక ఈ డ్రెస్ లో రకుల్ ప్రీత్ సింగ్ అందాల జలకన్యలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఈ అందానికి ఎలాంటి వారైన దాసోహం అవ్వాల్సిందే అని అంటున్నారు. చూపులతోనే కుర్రకారుకి గాలం వేస్తున్న ఈ అమ్మడు అందానికి ఎలాంటి వారైన వివసుడు కావాల్సిందే అని చెప్పాలి. ఆ హాట్ లుక్స్ మీరు కూడా చూసి ఆశ్వాదించండి.

